

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

## ఉమ్మడి వరంగల్

హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

సోమవారం | 30 | జూన్ | 2025 | పేజీలు : 19





# వేడెక్కిన పల్లెలు

ఆశావహుల్లో ఉత్సాహం నింపిన హైకోర్టు తీర్పు

రిజర్వేషన్ల పై ఉత్కంఠ

తమ స్థానం ఏ సామాజిక వర్గానికి రిజర్వు అవుతుందోనని సందిగ్ధం

ఓటర్ల ను ఆకట్టుకునే ప్రయత్నాలు షురూ

పంచాయతీ ఎన్నికల నిర్వహణకు అధికారులు సన్నద్ధం




సూర్య బ్యూరో ఉమ్మడి వరంగల్, జూన్ 29, మేజర్ న్యూస్...

పల్లెల్లో రాజకీయం ఒక్కసారిగా వేడెక్కింది. గ్రామ పంచాయతీ ఎన్నికలు ఎప్పుడెప్పు డా అని ఎదురు చూస్తున్న ఆశా వహుల్లో రాష్ట్ర హైకోర్టు తీర్పు నూతన ఉత్సాహం నింపింది. మూడు నెలల్లో పంచా యతీ ఎన్నికలు నిర్వహించాలం టూ రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించడంతో పోటీకి సై అం టున్న వారిలో జోష్ మొదలైంది. అయితే స్థానిక సంస్థలకు సంబంధించిన రిజర్వేషన్ల పై ఆశావహుల్లో ఉత్కంఠ నెలకొంది. మరో వైపు ఎన్నికల నిర్వహణ కు ప్రభుత్వం సంసిద్ధత వ్యక్తం చేయడం , కోర్టు కూడా ఆ దిశగా ఆదేశాలివ్వడంతో నోటిఫికేషన్ త్వరలోనే వెలు వడే మిగతా 2లో..

### జులై 4న హైదరాబాద్ కు ఖర్గే రాక

## ఘనంగా స్వాగతించాలి

వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి



హనుమకొండ, జూన్ 29, మేజర్ న్యూస్ సూర్య: జూలై 4న ఏఐసీసీ అధ్యక్షులు ఖర్గే హైదరాబాదుకు వస్తున్నారని వారిని ఘనంగా స్వాగతించాలని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి తెలిపారు. ఆదివారం వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలోని జిల్లా కాంగ్రెస్ భవన్ లో ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి హాజరైన పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతు జులై 4 న మిగతా 2లో..

### ఫుడ్ ఫెస్టివల్ ఏర్పాటు

## అభినందనీయం

వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

నగర మేయర్ గుండు సుధారాణి




2 లో

## విచ్చలవిడిగా గడ్డి మందు అమ్మకాలు




8 లో



2 లో

### కురుకుల్ల , భేరుండా అవతారంలో

## శ్రీ భద్రకాళి అమ్మవారు

భద్రకాళి దేవాలయంలో నాలుగవ రోజుకు చేరుకున్న శాకంబరి నవరాత్రా మహోత్సవాలు



## కురుకుల్ల , భేరుండా అవతారంలో

## శ్రీ భద్రకాళి అమ్మవారు



హనుమకొండ, జూన్ 29, మేజర్ న్యూస్ సూర్య: షోడశ్రీ కమాని అనుసరించి శ్రీ భద్రకాళి అమ్మవారిని ఆదివారం ఉదయం కురుకుల్ల గా సాయంత్రం భేరుండా గా అమ్మవారిగా అలంకరించి శాకంబరి నవరాత్ర మహోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. భద్రకాళి దేవస్థానం లో శాకంబరీ నవరాత్ర మహోత్సవాలు ఆదివారం నాటికి నాలుగవ రోజుకు చేరుకున్నాయి. ఉదయం అమ్మవారికి సుప్రభాత సేవతో ప్రారంభమైన పూజలు నిత్యాహ్నికం, క్షీరాన్న నివేదన నీరాజన మంత్ర పుష్పములతో ముగిసింది. ఆలయ ప్రధాన అర్చకులు భద్రకాళి శేషు శాకంబరి ఉత్సవ నిర్వహణ లోని నాల్గవ రోజు కార్యక్రమంలో భాగంగా అమ్మవారి దశ మహా విద్య లలోని కాళీ క్రమాన్ని అనుసరించి షోడశీ క్రమాని అనుసరించి ఉదయం కురుకుల్ల గా సాయంకాలం భేరుండా గాను అమ్మవారిని అలంకరించి నవరాత్ర విశేష పూజలు నిర్వహించారు. కురుకుల్లా మాత కాటుకలాంటి నల్లని చీకటి వర్ణముతో నుండి సముద్రము నందు మణిమయమైన నౌకాయానము అతిశీఘ్రముగా జరుపుచూ ప్రారబ్ధవశమున సంసార సాగరము నందు కొట్టుమిట్టాడుతున్న జీవులను తన నౌకయందు ఎక్కించుకొని దరిచేర్చును. భేరుండా మాత భక్తుల పాపములను శమింప జేయునని ఆలయ ప్రధాన అర్చకులు భద్రకాళి శేషు తెలిపారు. ఆదివారం కావడంతో అమ్మవారి దర్శనానికి భక్తులు పోటెత్తారు. ఆలయ ధర్మకర్తలు బింగి సతీష్, గాండ్ల స్రవంతి, జారతి వెంకటేశ్వర్లు, చైర్మన్ డాక్టర్ శివ సుబ్రహ్మణ్యమ్, ఈఓ శేషుభారతిలు భక్తులకు ఏలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లను స్వయంగా పర్యవేక్షించారు.

### జులై 4న హైదరాబాద్ కు ఖర్గే రాక

## ఘనంగా స్వాగతించాలి




మొదటి పేజీ తరువాయి..

ఏఐసిసి అధ్యక్షులు ఖర్గే హైదరాబాద్ వస్తున్నారని వారిని ఘనంగా స్వాగతించాలని పిలుపునిచ్చారు. పశ్చిమ నియోజకవర్గం నుండి పెద్ద సంఖ్యలో నాయకులు కార్యకర్తలు తరలి వెళ్లాలని ఇందుకుగాను తగిన ఏర్పాట్లలో ఉండాలని ముఖ్య నాయకులందరికి దిశా నిర్దేశం చేశారు. సమావేశంలో వరంగల్ డీసీసీ ప్రెసిడెంట్ ఎర్రబెల్లి స్వర్ణ, నియోజకవర్గ కార్పొరేటర్లు, డివిజన్ ప్రెసిడెంట్లు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# వేడెక్కిన పల్లెలు

మొదటి పేజీ తరువాయి..

అవకాశముందనే అభిప్రాయం వ్యక్తం అవుతుంది. ఈక్రమంలో ఆశావహులు ఓటర్లను ఆకట్టుకునే ప్రయత్నాలు షురూ చేస్తున్నారు. ప్రధాన రాజకీయ పార్టీల మద్దతు కూడా గట్టే ప్రయత్నాల్లో నిమగ్నం అవుతున్నారు.

### రిజర్వేషన్ల పై ఉత్కంఠ....

స్థానిక సంస్థలకు సంబంధించి రిజర్వేషన్ల పై ఆశావహుల్లో ఉత్కంఠ నెలకొంది. జెడ్పిటిసి, ఎంపిటిసి లతో పాటు సర్పంచ్ లుగా పోటీ చేయాల నుకునే ఆశావహులు తమ గ్రామ పంచాయతీ, తమ ప్రాదేశిక ప్రాతినిధ్య నియోజకవర్గం ఏ వర్గానికి రిజర్వు చేయబ డుతుందోననే అయోమయంలో ఉన్నారు. కొన్ని నెలలుగా ఈ రిజర్వేషన్ల విషయంలో నెలకొన్న గందర గోళంతో చాలా మంది నేతలు నిరుత్సాహంలో ఉన్నారు. రిజర్వేషన్లు ఇం కా ఖరారు కాకపోవడంతో ఆయా గ్రామాల్లోని కీలక నాయకులు , మండ లాల్లో పట్టు న్న నేతలు తమ అనుచరులను కాపాడుకోవడం కష్టంగా మా రిందనే వ్యాఖ్యలు వ్యక్తం అవుతున్నాయి. ఏ సామాజిక వర్గానికి రిజర్వేషన్ వస్తుందో ఇప్పుడే తెలియకపోవడం తో అన్ని సామాజిక వర్గాలకు చెందిన అనుచరులను తమ వెంట తిప్పుకునేందుకు నానా తంటాల పడుతున్నారనే వ్యాఖ్యలు గ్రామాల్లో వ్యక్తం అవుతున్నాయి. రిజర్వేషన్ తమకు అను కూలంగా వస్తే తానే బరిలోకి దిగేలా ... వేరే సామాజిక వర్గానికి రిజర్వే షన్ వస్తే ఆ సామాజిక వర్గానికి చెందిన తన అనుచరుడిని రంగంలోకి దింపేందుకు సన్నాహాలు చేసుకుంటున్నారు. ఉమ్మడి జిల్లాలో సర్పంచ్ పదవీ కాలం పూర్తయి ఏడాదిన్నర అవుతోంది. అప్పటి నుండి గ్రామ పంచాయతీలకు అధికారులే పర్సన్ ఇన్ చార్జ్ లుగా ఉన్నారు. అలాగే జెడ్పిటిసి, ఎంపిటిసి పదవీకాలం ముగిసి కూడా ఏడాది దగ్గర పడుతుంది. ఇప్పటి వరకు పర్సన్ ఇన్ చార్జిల పాలనలో జిల్లా , మండల పరిషత్ లు కొనసాగుతున్న సంగతి తెలిసిందే.

# ఫుడ్ ఫెస్టివల్ ఏర్పాటు అభినందనీయం



### వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

### నగర మేయర్ గుండు సుధారాణి

### ఫుడ్ ఫెస్టివల్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే, మేయర్, కూడా చైర్మెన్, కమిషనర్

వరంగల్ టౌన్, జూన్ 29, మేజర్ న్యూస్ సూర్య: ఫుడ్ ఫెస్టివల్ ఏర్పాటు అభినందనీయమని నగర మేయర్ గుండు సుధారాణి, వరంగల్ (పశ్చిమ)శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి లు అన్నారు. వరంగల్ మహానగర పాలక సంస్థ, పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ – (మెప్మా) సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం హనుమకొండ భద్రకాళి బండ్ లో ఏర్పాటు చేసిన స్ట్రీట్ ఫుడ్ ఫెస్టివల్ (వీధి ఆహార విక్రయాదారుల వంట కళల ప్రదర్శన, అమ్మకం) ను వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి, బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ లతో కలిసి నగర మేయర్ గుండు సుధారాణి ప్రారంభించారు. ఈ సందర్భం గా మేయర్ మాట్లాడుతూ తెలంగాణ రైజింగ్ లో భాగం గా వందరోజుల ప్రణాళిక అమలు కార్యక్రమంలో భాగంగా జూన్ 2 న ప్రారంభించడం జరిగిందని తెలిపారు. జీడబ్ల్యుఎంసి ఆధ్వర్యంలో వరంగల్( పశ్చిమ) నియోజక వర్గ పరిధి లో భద్రకాళి బండ్ పైన ఫుడ్ ఫెస్టివల్ ఏర్పాటు చేయడం జరిగిందని కమిషనర్ గా బాధ్యతలు చేపట్టిన తర్వాత మొదటిసారి ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమం విజయవంతం గా ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. మహిళలు ఆర్థిక పురోభివృద్ధి సాధించడానికి రాష్ట్ర ప్రభుత్వం ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని , మహిళా సంఘం సభ్యుల ద్వారా పిండి వంటకాలను తయారీ ద్వారా ఫెస్టివల్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. తొలిసారిగా భద్రకాళి బండ్ పైన తదుపరి ఖిలా వరంగల్, ఎనుమాముల ప్రాంతంలో కూడా ఫెస్టివల్ ఏర్పాటు చేయడం 100 రోజులలో మూడు వివిధ ప్రాంతాల్లో మెప్మా ద్వారా కార్యక్రమాల్ని చేపట్టడం జరుగుతుందని మేయర్ అన్నారు. వరంగల్ పశ్చిమ శాసనసభ్యులు మాట్లాడుతూ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళలకు పెద్దపీట వేయడం జరుగుతుందని ఇందుకోసం నగరవ్యాప్తంగా మూడు వివిధ ప్రాంతాలలో ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యంతో పాటు డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను కూడా మహిళల పేరు పై ఇవ్వడం జరుగుతుందని , పిండి వంటల ఏర్పాటు ద్వారా ఫెస్టివల్ కళకళలాడుతుందని, ప్రజా ప్రతినిధులు అధికారులు కార్పొరేటర్లు అందరూ సహకరించి మిగతా ప్రాంతాల్లో ఏర్పాటు చేసే ఫుడ్ ఫెస్టివలను విజయ వంతం చేసి ప్రోత్సహించాలని అన్నారు.అనంతరం వారు ప్రదర్శనలో ఏర్పాటు చేసిన వివిధ రకాల వీధి ఆహార పదార్థాలు, వంటకాలను పరిశీలించి రుచి చూశారు, కార్యక్రమంలో కార్పొరేటర్లు జన్ను షిభారాణి, అనిల్ కుమార్ ,జక్కుల రజిత, గుగులోతు దివ్యవాణి, మరుపల్ల రవి, అరుణ ,విక్టర్ , అదనపు కమిషనర్ జోనా, డి ఎఫ్ ఓ శంకర్ లింగం , డిప్యూటీ కమిషనర్లు రవీందర్ ,ప్రసన్న రాణి, హెచ్ ఓ రమేష్ ఎంహెచ్ఓ డాక్టర్ రాజేష్, డి ఎం సి రజిత రాణి ,టిఎంసి రమేష్, కమ్యూనిటీ ఆర్గనైజర్లు తదితరులు పాల్గొన్నారు.



# ఫారెస్ట్ క్లియరెన్స్ రాకున్నా
# శంఖుస్థాపన చేయడం విడ్డూరం

### 17నెలలకు పైసలు కట్టి గొప్పలు చెప్పుకుంటుండ్లు
### కాలయాపనకు శిక్ష ఎవరు భరించాలో చెప్పాలి
### మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్

మల్హార్, జూన్ 29 మేజర్ న్యూస్ సూర్య : ఖమ్మంపల్లి నుంచి భూపాలపల్లి వయా తాడిచర్ల మీదుగా కిషన్రావుపల్లి అటవీ మార్గం నుంచి నిర్మించే రహాదారికి కిషన్ రావుపల్లి వద్ద రోడ్డు నిర్మాణానికి ఫారెస్ట్ క్లియరెన్స్ రాకున్నా మంత్రి రోడ్డు పనులకు శంఖు స్థాపన చేయడం విడ్డూరంగా ఉందని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ విమర్శించారు. ఆదివారం మల్హార్ మండల కేంద్రమైన తాడిచర్లలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మంత్రి తీరులో మార్పు వస్తుందని అనేక విషయాలను దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేదన్నారు. ఓట్లు వేసి ఐదుసార్లు ఎమ్మెల్యేగా, మూడు సార్లు మంత్రిగా అవకాశం కల్పించిన ఈ ప్రాంత ప్రజలను మోసం చేస్తూనే ఉన్నారని అన్నారు. 2023వ సంవత్సరం 09వ నెలలో బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో స్టేజ్1 క్లియరెన్సుకు ఆర్డర్ కాపీ తీసుకువస్తే 10వ నెలలో ఎన్నికల నోటిఫికేషన్ విడుదల అయిందన్నారు. ఈ క్రమంలో తాము ఫారెస్టుకు చెల్లించాల్సిన రూ.4.70కోట్లు చెల్లించలేకపోయామన్నారు. అటు తర్వాత అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వంలో మంత్రిగా ఉండి ఆ డబ్బులు చెల్లింపుకు 17నెలలు ఆలస్యం చేశాడని అన్నారు. ఫారెస్టుకు డబ్బులు చెల్లించినప్పటికి ఈరోజు వరకు ఫారెస్ట్ క్లియరెన్స్ రాలేదన్నారు. ఆనాడు రూ.30కోట్లు మంజూరీ చేయించి పనులు పూర్తి చేశామని, కానీ కేవలం ఏడు కిలోమీటర్లు మాత్రమే ఫారెస్ట్ అనుమతి లేక ఆగిపోయిందన్నారు. కేవలం స్థానిక సంస్థల ఎన్నికలు వస్తున్నాయనే ఆలోచనతోనే గొప్పగా పనులు చేస్తున్నామని చెప్పుకోవడానికే ఈ శంఖుస్థాపన చేశారని, స్థానిక నాయకులకు చిత్తశుద్ధి ఉంటే నాగులమ్మ గుడి నుంచి తాడిచర్ల వరకు శిథిలమైన రోడ్డును వేయించేలా మంత్రిపై ఒత్తిడి తీసుకురావాలన్నారు. అలాగే అందుగు తండా వద్ద ఆగిపోయిన రహదారి పనులను పూర్తి చేయించాలన్నారు. ఈనాడు



తాడిచర్లను డేంజర్ జోన్ అంటూ మాట్లాడుతున్నాడని, మంత్రిగా డేంజర్ జోన్ క్లియర్ చేయించే సత్తా మంత్రికి లేదా అని ప్రశ్నించారు. కేవలం ఈ ప్రాంత ప్రజల ఓట్లకే ఆ కుటుంబం అలవాటు పడిందని, ఎన్నికలు, ఓట్లు వస్తేనే ప్రజలు, పథకాలు, అభివృద్ధి పనులు గుర్తుకు వస్తాయని ఆయన ఎద్దేవా చేశారు. మంత్రిగా ఓ ఐటీ కంపెనీనో, ఓ ఇండస్ట్రీనో తీసుకురావాలే కానీ ట్రాన్స్ఫార్మర్ రిపేర్ కేంద్రం ఏర్పాటు చేస్తామనడం మంత్రి అవివేకానికి నిదర్శమనమన్నారు. ఇప్పటికైనా ప్రజలు చైతన్యవంతులై ఆలోచన చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు కుంభం రాఘవరెడ్డి, యూత్ అధ్యక్షులు జాగరి హరీష్,నాయకులు కోట రవి గౌడ్, తాజోద్దీన్, వాలా యాదగిరి రావు, మాజీ కో ఆప్షన్ అయూబ్ ఖాన్, సోషల్ మీడియా ఇంచార్జ్జి అక్కినవేని సుమన్, మాజీ ప్రజా ప్రతినిధులు రాజేశ్వర్ రావు, సుంకరి సత్యనారాయణ, నాగేశ్వర్ రావు, శ్రీశైలం,సురేష్, వివిధ గ్రామాల ఆద్యక్షులు అన్నమనేనీ మధుసుధన్ రావు, నారా రమేష్, వెంకట్ రాజు, తదితరులు పాల్గొన్నారు.



### కోట గుళ్ళు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో
## గ్రామ దేవతలకు పూజలు



గణపురం జూన్ 29 మేజర్ న్యూస్ సూర్య: కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్లు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో ఆషాడ మాసం ఆదివారం శుక్ల చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని గ్రామదేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రతినెల నిర్వహించే పూజా కార్యక్రమాల్లో భాగంగా గ్రామ దేవతలకు పంచామృతాలతో అభిషేకం నిర్వహించి పట్టు వస్త్రాలతో ప్రత్యేకంగా అలంకరించారు పూజా కార్యక్రమాలను ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు నిర్వహించగా ఈ కార్యక్రమంలో కోట గుళ్ళు ఆలయ నిర్వాహకులు నాగపురి శ్రీనివాస్ గౌడ్ పరిరక్షణ కమిటీ సభ్యులు రౌతు కిషోర్ కొయ్యల గౌతమ్ గౌడ్, నల్లగొండ రాజు గౌడ్, పాణిగంటి గణేష్ తదితరులు పాల్గొన్నారు.2

## మృతుల కుటుంబాలను పరామర్శించిన పుట్ట మధుకర్



మల్హార్, జూన్ 29 మేజర్ న్యూస్ సూర్య : మండల కేంద్రమైన తాడిచర్ల లో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన పలు మృతుల కుటుంబాలను మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ పరమార్షించి ఓదార్చారు. గ్రామానికి చెందిన నల్లకుంట స్వరూప, ఒల్లాల కమలమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. శనివారం మండల కేంద్రంలో పర్యటించిన ఆయన మృతుల కుటుంబాలను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వారి వెంట బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు కుంభం రాఘవరెడ్డి, యూత్ అధ్యక్షులు జాగరి హరీష్, కోట రవి గౌడ్, తాండ్ర మల్లేష్. కామ బాపు, మేనం బాపు, మంథని సమ్మయ్య, తాండ్ర మార్కు, చల్లా కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.



## పెద్దతుండ్ల గ్రామ కాంగ్రెస్ నూతన కార్యవర్గం ఎన్నిక



మల్హార్, జూన్ 29 మేజర్ న్యూస్ సూర్య : మండలంలోని పెద్దతూండ్ల కాంగ్రెస్ గ్రామ నూతన కమిటీని ఆదివారం మల్లారం మాజీ ఎంపీటీసీ సభ్యులు అవిర్నేని ప్రకాష్ రావు ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామ శాఖ అధ్యక్షునిగా తాళ్ళ రవీందర్, ఉపాధ్యక్షులుగా వేల్పుల నర్స య్య, ప్రధాన కార్యదర్శులుగా రాపెల్లి కుమార్,దుండి స్వామి, అధికార ప్రతినిధి కందుగుల రాజశేఖర్, జోడు కొమురయ్య, సోషల్ మీడియా ఇంచార్జి గా పోలం శ్రీను, జనగాం రమేష్, అలాగే కార్యవర్గ సభ్యులను ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యకార్యక్రమంలో మండల మాజీ ఎంపీపీ మలహర్ రావు కాళేశ్వర దేవస్థానం డైరెక్టర్ నర్సింగ రావు, యూత్ ప్రధాన కార్యదర్శి రాహుల్, సీనియర్ నాయకులు జక్కుల వెంకటస్వామి,బండ విష్ణువర్ధన్ రెడ్డి, మంత్రి రాజసమ్మయ, కీర్తి రాములు, కుర్రె నరేష్,హేమంత్, సమ్మయ్య, మొతుకురి బాపు, గంధం రవి, కిషన్ నాయక్, ప్రశాంత్, శివ, గోవర్ధన్, కుమారస్వామి,జోడు రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



## ఫోటోగ్రాఫర్స్ మండల నూతన కమిటీ ఎన్నిక



తరిగొప్పుల జూన్ 29 మేజర్ న్యూస్ సూర్య : ఉమ్మడి వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు కృష్ణంరాజు విజయ్ కుమార్ మరియు జనగామ జిల్లా ఉపాధ్యక్షులు సుంకర యాదగిరి యాదవ్ తరిగొప్పుల మండల ఫోటోగ్రాఫర్ల గౌరవ అధ్యక్షులు నామ్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఆదివారం రోజున మండలంలోని ఏడు పోచమ్మల గుడి వద్ద మండల నూతన కమిటీని ఎన్నుకున్నారు అధ్యక్షునిగా పోలోజు రాజేష్ ఉపాధ్యక్షులుగా పబ్బోజు రామ బ్రహ్మాచారి ప్రధాన కార్యదర్శి బైరి సాయికుమార్ కోశాధికారి మేకల మహేష్ సహాయ కార్యదర్శి బెజ్జరబోయిన అరవింద్ కార్యవర్గ సభ్యులుగా సాంబారి రవి తాటికొండ మధు నూనె రమేష్ జిల్లా కార్యవర్గ సభ్యులు మెరుగోజు సుధాకర్ చిల్పూర్ మండల అధ్యక్షులు వద్దుల కుమార్ ద్రాక్ష పల్లి ప్రసాద్ శ్రావణ్ శ్రీకాంత్ కిషన్ తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలకు బిఆర్ఎస్ అండగా ఉంటుంది

## బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు కవిత

నెల్లికుదురు జూన్ 29 మేజర్ న్యూస్ (సూర్య): బారాస కుటుంబ సభ్యులకు బిఆర్ఎస్ అండగా ఉంటుందని బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు మాలోతు కవిత అన్నారు. ఆదివారం మండలంలోని నైనాలలోమాజీ సర్పంచ్ పెరుమాండ్ల నరసయ్య సతీమణి అమృతమ్మ, బ్రాహ్మణ కొత్త పెల్లిలో బిఆర్ఎస్ యూత్ నాయకులు చిర్ర యాకాంతం గౌడ్ నానమ్మ చిర్ర సత్యమ్మ ఇటీవల మృతి చెందగా మహబూబాబాద్ జిల్లా బారాస అధ్యక్షురాలు మాజీ పార్లమెంట్





సభ్యులు మాలోత్ కవిత అమృతమ్మ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని చెప్పి ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారితో మాజీ జెడ్పిటిసి మేకపోతుల శ్రీనివాస్ రెడ్డి, బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు పెరుమాండ్ల ఉపేందర్, బొల్లు మురళి యాదవ్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు చిర్ర శ్రీనివాస్, దండంపెల్లివెంకటసాయిలు, సుమన్ ,పెరుమాండ్ల తిలక్,బత్తినిఅజయ్ కుమార్, పెరుమాండ్లసూరయ్య, నగేష్, ఆకులగణేష్, కపిలాబాయి నరసింహమూర్తి, సురేష్, కొముర‌య్య తదితరులుఉన్నారు.

# ఎస్సీ హాస్టల్ వార్డెన్ ల పై చర్యలు తీసుకోవాలి

### ఎస్సీ విద్యార్థి సమైక్య, తెలంగాణ స్టూడెంట్ ఫెడరేషన్



తొర్రూర్ జూన్ 29 మేజర్ న్యూస్ (సూర్య) : విద్యార్థులకు సరైన వసతులు కల్పించ కుండ హాస్టళ్లకు రాకుండా హాస్టల్లో పట్టింపు లేకుండా ఉన్న తొర్రూరు కాలేజి హాస్టల్స్ స్కూల్ హాస్టల్ వార్డెన్లు,సమయపాలన పాటించని వార్డెన్లపై చర్యలు తీసుకోవాలని ఎస్సీ విద్యార్థి సమైక్య రాష్ట్ర కార్యదర్శి పంతం విజయందర్, తెలంగాణ స్టూడెంట్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు వెలిశాల శ్యామ్ మహర్ అధికారులను డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కనీస మౌలిక వసతులు కల్పించకుండా విద్యా సంవత్సరం స్టార్ట్ అయి 15 రోజులు గడుస్తున్న ఇప్పటివరకు ఎలాంటి సదుపాయాలు కల్పించకుండా. హాస్టల్ కు సమయానికి రాకుండా ఇష్టాను తీరిగా వ్యవహరిస్తున్న ఎస్టీ హాస్టల్ వార్డెన్ పై చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా వారు అన్నారు ఎస్సి వెల్ఫేర్ డి డి తక్షణమే హాస్టల్ని సందర్శించి విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకుని వారికి సమస్యలను పరిష్కరించాలని కోరారు. విచారణ చేసి వార్డెన్ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కళ్యాణ్,కార్తీక్ వినయ్, విజయ్ షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

## చెంగల సురేష్ మరణం పార్టీకి తీరని లోటు

### - వర్ధన్నపేట బీజేవైఎం నియోజకవర్గ కన్వీనర్ చెంగల సురేష్ నివాళులర్పించిన బిజెపి ఉమ్మడి జిల్లా నాయకులు



వర్ధన్నపేట జూన్ 29 మేజర్ న్యూస్ సూర్య: చెంగల సురేష్ గౌడ్ మరణం పార్టీకి తీరని లోటు అని వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే, ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొండేటి శ్రీధర్, బిజెపి జిల్లా అధ్యక్షుడు గంట నరేందర్ రెడ్డి, రాష్ట్ర నాయకులు తక్కలపల్లి రాజేశ్వరరావు అన్నారు. ఆదివారం వర్ధన్నపేట మండలం కాత్రియాల గ్రామంలో బీజేవైఎం నియోజకవర్గ కన్వీనర్ కీ.శే. చెంగల సురేష్ గౌడ్ దశదిన కార్యక్రమంలో పాల్గొని చిత్రపటానికి పూలతో నివాళులు అర్పించి వారి ఆత్మకు శాంతి చేకూరాలని , వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతినీ తెలిపారు. అనంతరం ఏర్పాటు చేసిన సంతాప సభలో మాట్లాడుతూ సురేష్ లేని లోటు ఎంతో బాధను గురి చేస్తుందని, ప్రజాక్షేత్రంలో, బిజెపి పార్టీలో తాను చేసిన సేవలను మరువలేనిదని గుర్తుచేస్తూ వారి కుటుంబానికి ఎల్లవేళలా తోడు ఉంటామని తెలియజేస్తూ వారి ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుడిని ప్రార్థించడం జరిగింది. ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా అధ్యక్షులు కొలను సంతోష్ రెడ్డి. వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యేలు వన్నాల శ్రీరాములు. డాక్టర్ టి రాజేశ్వరరావు, ఆరూరి రమేష్. బిజెపి జిల్లా నాయకులు కుందూరు మహేందర్ రెడ్డి. జడ సతీష్. పంజా వెంకటేశ్వర్లు. గార్లపాటి మంజుల రెడ్డి. వర్ధన్నపేట బిజెపి నియోజకవర్గం మాజీ కన్వీనర్ శ్రీరామ్ భూపాల్. వర్ధన్నపేట మాజీ మండల అధ్యక్షులు రాయపురం కుమారస్వామి. కార్యకర్తలు పార్టీ శ్రేణులు పాల్గొని ఘనంగా నివాళులర్పించారు.

## ఉచిత శిక్షణ ఉపాధి మేళాను సద్వినియోగం చేసుకోండి

### పరకాల ఎంపీడీవో పెద్ది ఆంజనేయులు



పరకాల, జూన్ 29, మేజర్ న్యూస్ సూర్య: దీన్ ద యాల్ ఉపాధ్యాయ గ్రామీణ కౌశల్ యోజన పథకంలో భాగంగా జూలై 1న పరకాల మండల పరిధిలోని నిరుద్యోగ యువతీ యువకులకు ఉచిత శిక్షణ ఉపాధి మేళా నిర్వహించడం జరుగుతుందని పరకాల యంపీడీఓ పెద్ది ఆంజనేయులు తెలిపారు .పరకాల మండల పరిధిలోని గ్రామాలకు సంబంధించిన నిరుద్యోగ యువతీ యువకులు తేదీ జూలై 1 వ తేదీ ఉదయం 10 గంటలలకు పరకాల ఎంపీడీవో కార్యాలయానికి తమ విద్యార్హత ధ్రువీకరణ పత్రాలు , రేషన్ కార్డు ఆధార్ కార్డు తీసుకొని హాజరు కావలసిందిగా కోరారు. ఇందులో ఎంపికైన వారికి కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ డిడియుజికేవై పథకం మరియు రాష్ట్ర ప్రభుత్వం ఈజీఎంఎం శాఖ సంయుక్తంగా శ్రీ టెక్నాలజీ వరంగల్ ఆధ్వర్యంలో వేర్ హౌస్ అసోసియేటెడ్ కోర్సుతో పాటు కంప్యూటర్ ట్రైనింగ్, స్పోకెన్ ఇంగ్లీష్ , పర్సనల్ డెవలప్మెంట్ ట్రైనింగ్ ఇవ్వడం జరుగుతుందన్నారు. శిక్షణ కాలంలో ఉచిత భోజనము, వసతి, యూనిఫామ్ 3 వేల రూపాయల స్కాలర్షిప్ , నేషనల్ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా మరియు రాష్ట్ర ప్రభుత్వం ఈజీ ఎం ఎం సర్టిఫికెట్ అందజేస్తారని తెలిపారు. శిక్షణ అనంతరం ప్రముఖ కార్పొరేట్ కంపెనీల యందు ఉద్యోగ అవకాశం కల్పిస్తారని పేర్కొన్నారు. పూర్తి వివరాల 9849131050, 9642141 539 నెంబర్ లో సంప్రదించాలని కోరారు.పరకాల మండల పరిధిలోని నిరుద్యోగ యువత ఈ సదావకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో యంపీడీఓ పెద్ది ఆంజనేయులు విజ్ఞప్తి చేశారు.



## కొమరం భీం కోయ గ్రామాన్ని సందర్శించిన మాజీ ఎంపీ డాక్టర్ మీడియా బాబురావు

### గ్రామంపై ఫారెస్ట్ అధికారుల దాడులు ఆపాలి

### గ్రామం లో కనీస వసతులు కల్పించాలి



ఏటూరునాగారం జూన్ 29 మేజర్ న్యూస్ సూర్య: ఏ టూర్ నాగారం మం డలం కొమరం భీం కోయగూడెంపై ఇటీవలే ఫారెస్ట్ అధికా రులు దాడి చేసి గుడి సెలు తొలగిం చేందుకు చేసిన దాడిపై ఆదివారం కొమరం భీమ్ కోయ గ్రామాన్ని మాజీ ఎంపీ డాక్టర్ మీడియం బాబురావుసందర్శించారు. ఈ సందర్భంగా వారు గ్రామస్తులతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. నివాసం ఉంటున్న నివాస గృహాల వద్దకు ఫారెస్ట్ అధికారులు వెళ్లి దాడులు చేయడం దుర్మార్గమని అన్నారు. ఎక్కడైనా నివసించే హక్కు ఉందని అందువలన పూర్తిస్థాయిలో హక్కులు సాధించుకునేంతవరకు పోరాటం చేయాలని,గ్రామస్తుల పోరాటానికి వెన్నుదన్నుగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు సూడి కృష్ణారెడ్డి జిల్లా కార్యదర్శి బి రెడ్డి సాంబశివ,జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎండి దావూద్, తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు దుగ్గి చిరంజీవి,దామోదర్ పాల్గొన్నారు.

# అర్హులందరికి సంక్షేమ పథకాలు అందిస్తున్న గొప్ప ప్రజా ప్రభుత్వం



**- నాడు కాంగ్రెస్ హయాంలో ఇచ్చిన రేషన్ కార్డు లు నేడు మళ్ళీ కాంగ్రెస్ హయాంలోనే**

**- ఒకే రోజు దాదాపు 2 కోట్ల పైగా అభివృద్ధి పనులకు కొబ్బరి కాయ కొట్టి శంకుస్థాపనలు**

**- వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు**

వర్ధన్నపేట జూన్ 29 మేజర్ న్యూస్ సూర్య: సంక్షేమం,అభివృద్ధి సమాపాలుగా చేస్తున్నాం. ప్రజలు అభివృద్ధికి సహకరించాలనీ ఎన్నికల నాటికి ప్రతి కాలనీలో చుక్క నీరు నిల్వకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటామని సబ్బండ వర్గాల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ ధ్యేయం అని వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు అన్నారు.వర్ధన్నపేట నియోజకవర్గ అభివృద్ధిలో భాగంగా ఆదివారం గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 14వ డివిజన్ ఎనుమాముల ఇందిరమ్మ కాలనీ ఫేస్-1 (ముసలమ్మ కుంట) నందు 40 లక్షల రూపాయల సాధారణ నిధులతో అంతర్గత రోడ్లు డ్రైనేజీ నిర్మాణాల కోసం కొబ్బరికాయ కొట్టి ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు శంకుస్థాపన చేసినారు. తొలుత కాలనీకి విచ్చేసిన ఎమ్మెల్యే నాగరాజు ని స్థానిక నాయకులు మహిళలు పెద్ద ఎత్తున శాలువాలతో సత్కరించి ఘన స్వాగతం పలికారు.అనంతరం ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ ప్రజల నమ్మకానికి న్యాయం చేయగలిగే నాయకత్వమే మా పాలన యొక్క పునాది అన్నారు. ప్రతి డివిజన్ అభివృద్ధికి నాడు ఎన్నికలలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేర్చుతూ వస్తున్నానని ప్రజల సహకారంతో రానున్న రోజుల్లో స్థానిక నాయకుల పర్యవేక్షణలో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతామని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లతో పేదలకు చిరకాల స్వప్నం నెరవేర్చడం నా బాధ్యత అని పేర్కొన్నారు.ఇది ఓటువేసిన ప్రజలకు రుణం తీర్చుకునే తరుణమని వారి ఆశల్ని వమ్ము చేయం చేయకుండా 3500 మంది పేదలకు ఇండ్లు అందించాల్సిన బాధ్యత నా భుజాలపై ఉందని అన్నారు.వచ్చే 5 ఏళ్లలో ప్రతి అర్హుడికి ఇల్లు ఇవ్వాలన్నది నా ముఖ్య సంకల్పం అని ఎమ్మెల్యే గారు స్పష్టం చేశారు. వర్ధన్నపేట నియోజకవర్గంలో గత పదేళ్లుగా జరగని అభివృద్ధి పనులను మేం వేగంగా పూర్తిచేస్తున్నామని రోడ్లు, సైడ్ డ్రైనేజీలు, మౌలిక వసతులు వంటి ప్రాథమిక అవసరాలపై ప్రత్యేక దృష్టితో ప్రణాళికాబద్ధంగా ముందుకెళ్తున్నామనీ అన్నారు.ప్రజల ఇబ్బందులను గుర్తించి, వాటికి శాశ్వత పరిష్కారాలు చూపేందుకు మా ప్రభుత్వం కట్టుబడి ఉంది అని ఎమ్మెల్యే నాగరాజు వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ తూర్పాటి సులోచన - సారయ్య, డివిజన్ అధ్యక్షుడు సయ్యద్ ఇంతియాజ్, స్థానిక గ్రామ పార్టీ అధ్యక్షుడు గొలుసుల సంతోష్, బండ్ల సురేందర్, కుంభం కుమారస్వామి, సందీప్ చారి, ఉరుగొండ రామకృష్ణ, మహిళా అధ్యక్షురాలు ఠాగూర్ సంధ్యారాణి, తాటి సమ్మక్క కుంభం స్వరూప, క్యాతం లక్ష్మీ, స్వరూప, స్వప్న, మానస, నూతి ఉమ,షానీ, డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.





## ఆర్యవైశ్య సంఘం భవన నిర్మాణానికి ఎకరం భూమిని కేటాయిస్తాం

### మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు

వరంగల్ టౌన్, జూన్ 29, మేజర్ న్యూస్ సూర్య: ఆర్యవైశ్య సంఘం భవన నిర్మాణానికి ఎకరం భూమిని కేటాయిస్తామని మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు హామీ ఇచ్చారు. ఆదివారం వరంగల్ లోని రామన్నపేట ఆర్యవైశ్య సంఘం సత్రంలో నిర్వహించిన ఆర్యవైశ్య సంఘం సమావేశంలో ముఖ్యఅతిథిగా మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొండా మురళీధర్ రావు ఆర్యవైశ్య సంఘం సత్రాన్ని సందర్శించారు. ఆర్యవైశ్య సంఘం నాయకులు తమ సంఘం సమస్యలను





మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి దృష్టికి తీసుకు రాగా వెంటనే స్పందించిన మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి సమస్యలు విని తెలుసుకొని అక్కడికక్కడే కొన్ని సమస్యలను పరిష్కరించారు. భవిష్యత్తులో కూడా ఏమైనా సమస్యలు ఉన్నచో తమ దృష్టికి తీసుకొని వస్తే పరిష్కరిస్తామని, సంఘం అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని తెలిపారు. జక్కులుద్దీన్ లోని ఎకరం భూమిని ఆర్యవైశ్య సంఘం భవన నిర్మాణానికి కేటాయిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో వరంగల్ తూర్పు నియోజకవర్గ ప్రజలు, కార్పొరేటర్లు, కంటెస్టెడ్ కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, మహిళా నాయకులు, యూత్ నాయకులు , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మిత్రునికి అల్లం బాలకిషోర్ రెడ్డి ఆర్థిక సహాయం



గీసుగొండ జూన్ 29 మేజర్ న్యూస్ (సూర్య): గంగదేవిపల్లి గ్రామానికి చెందిన గాథం కుమారస్వామి ఇటీవల రోడ్డు ప్రమాదంలో కాలు విరగగా విషయం తెలుసుకున్న సామాజికవేత్త అల్లం బాలకిశోర్ రెడ్డి పది వేల రూపాయలు ఆర్థిక సహాయం చేశారు.ఈ కార్యక్రమం లో జిల్లా కాంగ్రెస్ నాయకులు వీరగోని రాజుకుమార్,గంగదేవిపల్లి మాజీ సర్పంచ్ గోనె మల్లారెడ్డి,మదాసి రాంబాబు,గోనె లింగమూర్తి,మెడిద కృష్ణ, మామిండ్ల లింగమూర్తి గోనె సతీష్. గడ్డమిది బాలరాజు,గోనె రాజు,యార రమణయ్య,యార మల్లారెడ్డి,వడిదల శ్రీధర్,పెండ్లి లింగమూర్తి,పెండ్లి కొమురెల్లి, గోపతి మల్లయ్య,గోనె రమేష్,గోనె జయపాల్,న్యాల రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత కుట్టు శిక్షణ కేంద్రాన్ని సందర్శించిన విశ్రాంత ఉపాధ్యాయురాలు వరలక్ష్మి టీచర్





## చెంగల సురేష్ గౌడ్ కుటుంబానికి అండగా ఉంటాం

### సురేష్ కు ఘన నివాళులు అర్పించిన గౌడ సంఘాలు

వర్ధన్నపేట జూన్ 29 మేజర్ న్యూస్ సూర్య: ఇటీవల తాడి చెట్టుపై నుండి పడి మరణించిన చెంగల సురేష్ కుటుంబానికి గౌడ సంఘం పక్షాన అండగా ఉంటామని గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు భువనగాని యాదగిరి గౌడ్ అన్నారు. ఆదివారం మండలంలోని కట్ర్యాల గ్రామంలో తాటి చెట్టు పై నుంచి పడి చనిపోయిన చెంగల సురేష్ గౌడ్ సంతాప సభ ఆయన స్వగృహంలో ఏర్పాటు చేశారు. ఈ సంతాప సభకు గౌడ సంఘాల నాయకులు బోనగాని యాదగిరి గౌడ్, జనగాం శ్రీనివాస్ గౌడ్, అనంతుల రమేష్ గౌడ్,పులి మోహన్ గౌడ్, న్యాయవాది విక్రమ్ గౌడ్, గౌడ సంఘం అధ్యక్షులు చెంగల శ్రీనివాస్ గౌడ్ హాజరు తదితరులు హాజరై సురేష్ గౌడ్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షులు యాదగిరి గౌడ్ మాట్లాడుతూ సురేష్ గౌడ్ ఒక క్రమ శిక్షణ గల కార్యకర్తగా అంచలంచలుగా ఎదగడం జరిగిందన్నారు. అదే విదంగా గీత వృత్తిని నిర్వహిస్తూ గౌడ సంఘాలలో అంచె లంచెలుగా ఎదగడం జరిగిందన్నారు. గౌడ అభివృద్ధికి సురేష్ గౌడ్ ఎనలేని సేవలు అందించడం జరిగిందన్నారు. చిన్న వయసులో పలువురి మన్ననలు పొందిన సురేష్ గౌడ్ మరణం తీరని లోటని, సురేష్ గౌడ్ కు ప్రభుత్వం దహన ఖర్చులు నిమిత్తం ఇచ్చే 25 వేలు, రూ. 10 లక్షలు ఎక్స్ గ్రేషియా కుటుంబానికి వెంటనే మంజూరు చేసి ఆదుకోవాలని,గీత కార్మికుల మరణాలు ఆపాలంటే సేఫ్టీ మోకులు 33 జిల్లాలకు చెందిన గీత కార్మికులకు వెంటనే అందించాలని డిమాండ్ చేశారు. పెండింగ్ ఎక్స్ గ్రేషియా వెంటనే అందించాలని విజ్ఞప్తి చేశారు.

### జిల్లా కో ఆప్షన్ మెంబర్ వలియాబీ సలీం

ఏటూరునాగారం, జూన్ 29మేజర్ న్యూస్ సూర్య : ఏటూరునాగారం లోని షిర్డీసాయిబాబా దేవాలయం ఫంక్షన్ హాల్లో గ్రామ స్వరాజ్య సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత కుట్టు శిక్షణ కేంద్రాన్ని ఆదివారం విశ్రాంత ఉపాధ్యాయురాలు వరలక్ష్మి సందర్శించడం జరిగింది.జిల్లా పరిషత్ పాఠశాల లో ఈమె మొట్ట మొదటి మహిళా టీచర్ గా విధులు నిర్వహించారు. అంతే కాకుండా పట్టణంలో స్థిర పడుతూ కూడా ఏటూరునాగారం లో పదవ తరగతి లో అత్యధిక మార్కులు తెచ్చుకున్న విద్యార్థులకు నగదు బహుమతులు అందజేశారు .సాయిబాబా దేవాలయం లో కూడా కొన్ని వస్తువులు బహుకరించారు.వరలక్ష్మి టీచర్ రాకతో శిక్షణ కేంద్రం మహిళలు స్వాగతం పలికారు. అనంతరం వారు నేర్చుకున్న కుట్టు శిక్షణ పనిని వారికి వివరించారు.ఏటూరునాగారం గ్రామంలో విద్యార్థులకు, దైవ,సామాజిక కార్యక్రమంలో ముందు వుంటూ తమదైన శైలిని నిరూపించుకుంటూ. గ్రామస్తుల ,ప్రజల, అధికారుల మన్ననలు పొందారు.పూర్వ విద్యార్థులు కూడా కలిసి గురువు లాగా,తల్లి లాగా ప్రార్థిస్తూ పాదాభివందనం చేశారు.ఇలా అనేక కార్యక్రమాలు చేస్తూ వరలక్ష్మి టీచర్ ఏటూరునాగారం అంటే చెరగని ముద్ర వేసుకున్నారు.నా వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుంది అని వరలక్ష్మి టీచర్ అనగానే మహిళలు చప్పట్లతో హాల్ మారు మోగేలా అభినందనలు వెల్లు బుచ్చారు..అలాగే పలువురు వక్తలు వలియాబీ



సలీం, రమాదేవి మాట్లాడుతూ మహిళలు అన్నీ రంగాల్లో అభివృద్ధి చెందాలని కొనియాడారు. అనంతరం కమిటీ ఆధ్వర్యంలో చిరు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో ట్రైనర్లు రమాదేవి, శైలజ, జిల్లా కోఆప్షన్ మాజీ సభ్యురాలు వలియాబీ సలీం,సుగుణ,ఆలయ చైర్మన్ పెండ్యాల ప్రభాకర్, కోశాధికారి వెంకట్రావు, సహాయ కార్యదర్శి గంజి రమేష్,పూర్వ విద్యార్థులు మహేష్,చందు,సింధు,కుట్టు శిక్షణ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ధాత్రి హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం

రేగొండ,జూన్ 29,మేజర్ న్యూస్ (సూర్య) : జయశంకర్ భూపాలపల్లి జిల్లా రేగొండ మండలంలోని భాగిర్తిపేట గ్రామ వాస్తవ్యులైన బొక్క శంకర్, బోనగిరి సుమన్ ల ఆధ్వర్యంలో ధాత్రి ఆర్థోపెడిక్, సైకియాట్రీ హాస్పిటల్ వారు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఆదివారం ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ మెగా వైద్య శిబిరంలో సుమారు 300 మందికి పైగా ఆసుపత్రి వైద్య నిపుణులు డాక్టర్ అంబటి అజయ్ కుమార్ సారథ్యంలో వైద్య పరీక్షలు చేశారు. అవసరమైన ప్రతి ఒక్కరికీ ఉచితంగా షుగర్, బీపీ వంటి పరీక్షలు చేపట్టి రోగనిర్ధారణ చేశారు. ఎముకలు,కీళ్లు, వెన్నెముక,కీళ్ల మార్పిడి వంటి వ్యాధులకు పరీక్షలు చేసి పాటించాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ధాత్రి హాస్పిటల్ డాక్టర్ అంబటి అజయ్ కుమార్ మాట్లాడుతూ.. భాగిర్తిపేట గ్రామ ప్రజలకు సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతోనే ఈ ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించినట్లు తెలిపారు. ధాత్రి ఆసుపత్రిలో 24 గంటల





పాటు అన్ని రకాల సూపర్ స్పెషాలిటీ సేవలు అందుబాటులో ఉన్నాయని వెల్లడించారు. ఈ సందర్భంగా శంకర్,సుమన్ లు ధాత్రి హాస్పిటల్ యాజమాన్యానికి గ్రామ ప్రజల తరపున ధన్యవాదాలు తెలియజేశారు. ఈ శిబిరంలో ధాత్రి హాస్పిటల్ సిబ్బంది రాహుల్, అక్షయ, మాధురి, సర్పంచ్ బొక్క భాస్కర్, పెండెల శంకర్, పెండెల ఉపేందర్, పసుల స్వామి, పెండెల అనిల్, మంద జీవన్, బొక్క కిరణ్, పసుల జక్కీ, మంద చిట్టీ బాబూ, పసుల సుమన్,పంచాయతీ సిబ్బంది సౌందరయ్య, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలి

### సిఐటియు జిల్లా అధ్యక్షుడు మహ్మద్ బషీర్

వర్ధన్నపేట జూన్ 29 (మేజర్ న్యూస్ సూర్య) : కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతి రేఖ విదానాలను ప్రతిఘటించాలని పెట్టుబడిదారుల ప్రయోజనాల కోసం కార్మిక వర్గాన్ని బలిచ్చే విధంగా తీసుకోచ్చిన లెబర్ కోడ్లను రద్దు చేయాలని డిమాండ్ చేస్తు జూలై 9న దేశవ్యాప్తంగా చేపట్టిన సార్వత్రిక సమ్మెను విజవంతం చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షుడు మహ్మద్ బషీర్ పిలుపునిచ్చారు. ఆదివారం వర్ధన్నపేట పట్టణ కేంద్రంలోని భారతీ య నాటక కళా సమితి ఆవరణంలో నిర్వహించి పర్వతగిరి, రాయపర్తి, వర్ధన్న పేట మండలాల వివిధ రంగాలకు చెందిన కార్మికులతో విస్తృత స్థాయి సమా వేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మహ్మద్, బషీర్, తు ఎమ్మల సాంబ






య్యలు మాట్లాడుతూ కార్మిక వర్గంలో ఎన్నో సంవత్సరాలుగా పోరాటాలు చేసి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దు చేసి వాటి స్థానంలో కేంద్ర ప్రభుత్వ తెచ్చిన నాలుగు లేబర్ కోడులను విదా నాలను వ్యతిరేకించి వాటి రద్దు చేయాలని కార్మిక సంఘాలు అన్ని ట్రేడ్ యూనియన్ల ఆధ్వర్యంలో జూలై 9న దేశ వ్యాప్తంగా సార్వత్రిక సమ్మెకు పిలుపునివ్వడం జరిగిందని వివిధ రంగాల కార్మికులు పెద్ద ఎత్తున త రలివచ్చి సమ్మెను విజవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ నాయకులు గోపి. ఆశ వర్కర్స్ యూనియన్ నాయకులు రేణుక, చైతన్య, అన్నపూర్ణ, భవన నిర్మాణ కార్మి క సంఘం నాయకులు సుంకరి బిక్షపతి, అక్బర్, దుస్స రంజిత్, ఆంగన్వాడి వర్కర్స్ యూనియన్, ప్రాజెక్టు అధ్యక్షులు కార్మిల పద్మ, స్వరూప, రేణుక, భారతి, అరుణ, రజిత, మున్సిపాలిటి వర్కర్స్ యూనియన్ సభ్యు లు ఓర్పు మల్లమ్మ, సీనపెల్లి రజిత, కాంతమ్మ, తదితరులు పాల్గొన్నారు.

---

## బిజేపి పార్టీ రాష్ట్ర అధ్యక్షులుగా దళితులకు అవకాశం కల్పించాలి

### డిఎన్ఎస్ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు తుమ్మల కుమారస్వామి



వర్ధన్నపేట జూన్ 29 (మేజర్ న్యూస్ సూర్య) : బిజేపి పార్టీ రాష్ట్ర అధ్యక్షులుగా దళితులకు అవకాశం కల్పించాలని దళిత నిరుద్యోగ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు తుమ్మల కుమారస్వామి కోరారు. ఆదివారం కంజర ల స మ్మయ్య అధ్యక్షతన నిర్వహించిన సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశానికి ఆయన ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడుగా దళితుడు మల్లికార్జు 5 కార్లే, తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు అవకాశం కల్పించినట్లు బిజేపి పార్టీ దళితులకు అధ్యక్ష పదవికి ఆవకాశం కల్పించాలని లేని పక్షంలో బిజేపి దళిత వ్యతిరేఖ పార్టీగా మిగిలిపోతుందని ఆయన అన్నారు. గత ఎన్నికల మేనిపెస్టోలో ప్రకటించినట్లు కేంద్ర ప్రభుత్వం ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానని మోది ప్రభుత్వం ఇవ్వలేదని ఇప్పటికైన దేశ వ్యాప్తంగా నిరుద్యోగులకు ఉద్యోగ ఆవవాశాలు కల్పిం చాలన్నారు. బిసి కులా గణన చేపట్టాని రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో ఆమోదం తెలిపి పార్లమెంట్కు పంపిస్తే జాప్యం చేస్తుందని అలా కాకుండ స్థానిక సంస్థల ఎన్నికలకు ముందే బిసీ కుల గణన చేసి బిల్లును పార్ల మెంట్ లో అమోదింపజేసి 42 శాతం రిజర్వేషన్లు వర్తింపచేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మారముండ్ల యాకుబ్, మునిగల అరుణ్ కుమార్ చల్ల మిథిన్, బరిగెల బాబు తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమకారుల దీక్షను జయప్రదం చేయండి

### టియుఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి చంటి భద్రయ్య



వెంకటాపూర్ (రామప్ప) జూన్ 29 మేజర్ న్యూస్ సూర్య: ములుగు జిల్లా కేంద్రంలో తెలంగాణ ఉద్యమకారుల ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించనున్న శాంతి యాత్ర నిరాహారదీక్ష కార్యక్రమాన్ని విజయ వంతం చేయాలని టియుఎఫ్ ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి చంటి భద్రయ్య ఒక ప్రకటనలో కోరారు.రాష్ట్ర కమిటి అధ్యక్షుడు చీమ శ్రీనివాస రావు పిలుపుమేరకు ములుగు జిల్లా కేంద్రంలోని గాంధీ విగ్రహం వద్ద నిర్వహించే దీక్ష కార్యక్రమాన్ని ములుగు జిల్లాలోని పది మండలాలకు చెందిన ఉద్యమకారులు పార్టీలకు అతీతంగా అందరూ దీక్షలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఉద్యమ కారుల కోసం మ్యానిఫెస్టోలో పేర్కొన్న హామీలను వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ ఈ కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని అన్నారు.ప్రతి ఉద్యమ కారుడికి ఎలాంటి షరతులు లేకుండా 250 గజాల ఇంటి అడుగు స్థలం, గుర్తింపు కార్డు,25000 పెన్షన్ స్కీమ్, ప్రత్యేక కార్పొరేషన్,హెల్త్ కార్డులు మంజూరు చేయాలని కోరారు.ప్రభుత్వ మెడలు వంచైన సరే హామీలను నెరవేర్చుకునే వరకు ఉద్యమకారుల పోరాటం ఆగదని పేర్కొన్నారు.

## మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలుగా గోలి లావణ్య ఎన్నిక



భూపాలపల్లి టౌన్ జూన్ 29 మేజర్ న్యూస్ సూర్య:భారత జాతీయ మహిళా సమాఖ్య (ఎన్ ఎఫ్ ఐ డబ్ల్యూ) జిల్లా నిర్మాణ మహాసభ లో జిల్లా అధ్యక్షురాలు గా లావణ్య ను ఎన్నుకున్నట్లు రాష్ట్ర సమితి సభ్యురాలు కోరిమి సుగుణ తెలిపారు. ఎన్ ఎఫ్ ఐ డబ్ల్యూ జిల్లా నిర్మాణ సభలో మహిళలు ఎదురుకుంటున్న సమస్యల పై చర్చించి భవిష్యత్ కార్యాచరణ రూపొందించుకున్నామని తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన భారత జాతీయ మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు గోలి లావణ్య మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మహిళలకు ఇచ్చిన హామీలను నిలుపుకోవాలని ముఖ్యంగా రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు 2500 రూపాయల కేటాయిస్తామని చెప్పి ఆ హామిని నిలుపుకోలేదని తెలిపారు. నాపై ఎంతో నమ్మకంతో బాధ్యతలు ఇచ్చిన భారత జాతీయ మహిళా సమైక్య నాయకత్వానికి, సిపిఐ పార్టీ జిల్లా కమిటీకి ధన్యవాదాలు తెలియజేస్తూ మహిళా సమాఖ్య అభివృద్ధి కోసం పాటుపడతానని, మహిళలు ఎదుర్కొంటున్న సమస్యల పైన పోరాటాల నిర్వహిస్తామని లావణ్య తెలిపారు.

## రాష్ట్రంలో జర్నలిస్టులకు స్వేచ్ఛ లేదు

### పెండ్యాల రంజిత్ కుమార్



కాటారం, జూన్ 29, మేజర్ సూర్య న్యూస్: తెలంగాణ రాష్ట్రంలో జర్నలిస్టులకు స్వేచ్ఛ లేకుండా పోతుందని కాటారం సబ్ డివిజన్ ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు పెండ్యాల రంజిత్ కుమార్ అన్నారు. హైదరాబాదులోని మహా న్యూస్ ఛానల్ కార్యాలంపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండించారు . ప్రజాస్వామ్యంలో ఇలాంటి దాడులకు చోటు లేదని, బెదిరింపులు, దాడులతో మీడియాను కట్టడి చేయాలని ఆలోచన మంచిది కాదని అన్నారు. సమాజంలో దీన్ని ఆమోదించారని పేర్కొన్నారు.మీడియాలో ప్రసారమయ్యే వార్తలు, కథనాలపై అభ్యంతరాలు ఉంటే చట్టపరమైన మార్గంలో స్పందించాలి కానీ, దాడులకు పాల్పటం సమజసం కాదని అన్నారు. దానికి పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రతి ఒక్కరు కూడా ఇలాంటి దాడులను ప్రతి జర్నలిస్టు వ్యతిరేకించాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి సయ్యద్ షఫిక్ హైమద్, కోశాధికారి షేక్ దిన్ మహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్ తో దుక్కిటెద్దు మృతి



వెంకటాపూర్(రామప్ప) జూన్ 29 మేజర్ న్యూస్ సూర్య : ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తో మండలంలోని మల్లయ్య పల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని వెంకటేశ్వర్లు పల్లికి చెందిన కన్నం సారయ్య అనే రైతుకు చెందిన రూ.70 వేలు విలువగల దుక్కిటెద్దు మృతి చెందిన సంఘటన ఆదివారం చోటుచేసుకుంది. బాధిత రైతు కథనం ప్రకారం. ఆదివారం ఉదయం ఎద్దులను మేతకు విడిసిపెట్టినట్లుగా తెలిపారు. మేత మేస్తున్న ఎద్దు పొలాల్లో ఉన్న ట్రాన్స్ పార్మర్ సపోర్ట్ వైర్ కి విద్యుత్ షాక్ రావడంతో ఎద్దు అక్కడికక్కడే మృతి చెందినట్లుగా రైతు కన్నం సారయ్య కన్నీరు కన్నీరు పర్యంతం అయ్యాడు. ప్రభుత్వం, సంబంధిత ఉన్నతాధికారులు ఆర్థికం గా ఆదుకోవాలని వేడుకున్నాడు.

# విచ్చలవిడిగా గడ్డి మందు అమ్మకాలు




నడికూడ, జూన్ 29, మేజర్ న్యూస్ సూర్య: రైతులు వ్యవసాయ భూములలో పంటలు సాగు చేసే సమయంలో కలుపు మొక్కలు నివారణ కోసం విచ్చలవిడిగా గడ్డి మందులను పిచికారి చేయడంతో వ్యవసాయ భూములు కీటకాలు పురుగులు చనిపోవడమే కాకుండా పండిన పంటలపై పురుగు మందుల అవశేషాలు ప్రయోగాలలో కనిపించడంతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పురుగు మందులను అమ్మవద్దని ఆదేశాలు జారీ చేశారు. అయినప్పటికీ వ్యవసాయ శాఖ అధికారులు పట్టించు కోకపోవడం తో కొందరు ఎరువులు పురుగు మందుల వ్యాపారస్తులు రాజకీయ పలుకుబడి ఉన్నవారు కావడంతో గుట్టు చప్పుడు కాకుండా అమ్మకాలు నిర్వహిస్తున్న వ్యవసాయ శాఖ అధికారులు పట్టించుకోవడంలేదని ఆరోపణలు వినవస్తున్నాయి. నిరంతరము ఎరువులు పురుగు మందుల దుకాణాలను తనిఖీలు చేసి పురుగుమందు అమ్మకాలు జరిపినట్లైతే చర్యలు తీసుకోవాలని ఆదేశాలు ఉన్నప్పటికీ అవి పట్టించుకోవడం లేదని పలువురు విమర్శిస్తున్నారు.

### గోదాములలో గడ్డి మందు నిల్వలు ...

మండలంలోని వివిధ గ్రామాల్లో ఎరువులు పురుగు మందుల వ్యాపారస్తులు ప్రభుత్వం నిషేధించిన గడ్డి మందులను గోదాములు తమకు పరిచయం అయినటువంటి వ్యక్తుల ఇండ్ల వద్ద నుంచి అక్కడి నుండి అమ్మకాలు సాగిస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. మరికొందరు వ్యాపారస్తులు తమ దుకాణం ఉన్నటువంటి గ్రామంలో కాకుండా ఇతర గ్రామాల్లో తనకు పరిచయం ఉన్నటువంటి వ్యక్తులు నివాసం ఉండే ఇండ్లలో పురుగు మందులను నిల్వ ఉంచి అక్కడినుండి బిల్లులు లేకుండా రైతులకు అమ్మకాలు సాగిస్తున్నట్లు ఆరోపణలు వినవస్తున్నాయి. రైతులు తక్కువ డబ్బులతో కలుపు మొక్కలు నివారించాలని ఉద్దేశంతో విచ్చలవిడిగా గడ్డి మందులను పంట చెట్లపై పిచికారి చేయడంతో పండించిన సరుకులను వినియోగించు కునేవారు తరచుగా అనారోగ్యం పాలవుతున్నారు. అధికారులు తనిఖీలు చేస్తున్నారని సమాచారంతో కొందరు వ్యాపారస్తులు కొద్దిరోజుల పాటు అమ్మకాలు నిలిపివేసి అనంతరం గడ్డి మందు అమ్మకాలు సాగిస్తున్నట్లు తెలుస్తుంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు

# బుద్ధారం పాఠశాలలో అన్ని సౌకర్యాలు కల్పిస్తాం



### భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అధికారులతో కలిసి పాఠశాల పరిశీలన

గణపురం రూరల్ జూన్ 30 మేజర్ న్యూస్ సూర్య: బుద్ధారం పాఠశాలలో అన్ని సౌకర్యాలు కల్పిస్తామని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. ఆదివారం మండలంలోని బుద్ధారం గ్రామంలో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పర్యటించారు.ఈ సందర్భంగా ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో నూతనంగా నిర్మించనున్న అంగన్వాడీ భవనాలకు అవసరమైన స్థలాలను ఈడబ్ల్యూఐడీసీ డీఈ రామకృష్ణ, ఏఈ జీవన్ కుమార్, గ్రామ నాయకులతో కలిసి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పరిశీలించారు. అదేవిధంగా, పాఠశాల ప్రహరీ గోడ పునరుద్ధరణ పనులు, పాఠశాల ప్రాంగణంలో ఓపెన్ జిమ్, సీసీ కెమెరాల ఏర్పాటుతో పాటు విద్యార్థులకు ఇతర మౌలిక వసతుల కల్పనలకు అధికారులతో చర్చించారు. అన్ని పనులకు త్వరితగతిన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఎమ్మెల్యే అధికారులకు ఆదేశించారు. త్వరలోనే అన్ని పనులను ప్రారంభించేలా చర్యలు చేపట్టాలని అన్నారు.బుద్ధారం గ్రామ బస్టాండు సెంటర్ లో కొడవటంచ వెళ్లే దారిలో




కొత్తగా నిర్మించనున్న శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి ఆర్చి పనులకు సంబంధించి అధికారులతో చర్చించారు.

# అక్రమ వెంచర్ పై అధికారుల చర్యలేవి

**రియాల్టర్లకు అధికారుల అండదండలే కారణమా?**

**పత్రికలో కథనం ప్రచురించినప్పటికీ పట్టించుకోని తీరు**

**నోటీసులు ఇచ్చి చేతులు దులుపుకున్న పంచాయతీ కార్యదర్శి**

**నోటీసులు ఇచ్చిన సమాధానం రాలేదని సాకు చెబుతున్న తీరు**

తొర్రూర్ జూన్ 29 మేజర్ న్యూస్ (సూర్య): స్థానిక మండలం గోపల గిరి గ్రామం శివారు బాల మైసమ్మ దేవాలయం వెనుక భాగంలో, సర్వే నెంబర్ 44/ఆ/1/1/1/1/2, సుమారు రెండు ఎకరాల పైచిలుకు, వ్యవసాయ భూమిలో ఎలాంటి ప్రభుత్వ పరమైన అనుమతులు లేకుండా అక్రమ వెంచర్





ఏర్పాటు చేసి కొందరు రియాల్టర్లు, అమాయక ప్రజలకు గుంటల చొప్పున అమ్మకాలు చేసి, లక్షల్లో కూడా పెట్టుకుంటున్నారని, పత్రికలో కథనం ప్రచురించినప్పటికీ. వెంచర్ పై ఎలాంటి చర్యలు చేపట్టకుండా, పంచాయతీ కార్యదర్శి నోటీసులు ఇచ్చి చేతులు దులుపుకోవడంతో చర్చని అంశంగా మారింది. దీనికి కారణం, పంచాయతీ కార్యదర్శికి రియాల్టర్లతో చీకటి ఒప్పందమే కారణమా అని స్థానికులు చర్చించుకుంటున్నారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా రియాల్టర్లు పనిచేస్తుంటే, వాటిని నిలువరించవలసిన కార్యదర్శి' కంచ చేను మేస్తే కాపు ఎవరు అన్న చందంగా' పనిచేయడం ఏంటని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. దీని వెనక రియాల్టర్ ల నుండి పంచాయతీ కార్యదర్శికి, చేతివాటం ముట్ట చెప్పారని



వదంతులు వినిపిస్తున్నాయి, కానీ స్థానికులు మాత్రం ఇది నిజమే అంటున్నారు. ఇలాంటి అధికారుల తీరుమూలంగానే, రియాల్టర్లు అక్రమ వెంచర్లను ఏర్పాటు చేసుకొని అమాయకులను మోసం చేస్తూ సొమ్ము చేసుకుంటున్నారని స్థానికులు బావాటంగా చర్చించుకుంటున్నారు ఇలాంటి రియాల్టర్లపై. ప్రభుత్వ అధికారులు బాధ్యతగా ఉండవలసింది పోయి, ప్రభుత్వ ఖజానాకు గండి కొడుతూ అక్రమ ధనార్జనే ధ్యేయంగా పనిచేస్తున్నారు అనేదానికి ఇదే సాక్ష్యంగా మిగలడం విశేషం. పత్రికా ప్రతినిధి ఈ అంశంపై కార్యదర్శిని చరవాణి ద్వారా వివరణ కోరగా, నోటీసులు ఇచ్చిన కూడా వారి నుండి ఎలాంటి స్పందన లేదని చెప్పడం హాస్యాస్పదంగా మారింది. కావున జిల్లా కలెక్టర్ పంచాయతీ కార్యదర్శి తీరుపై అక్రమ వెంచర్ నిర్వాహకుల, అరాచకాలపై, విచారణ చేపట్టి చట్టపరమైన చర్యలు తీసుకొని ప్లాట్లు కొనుగోలు చేసిన వారికి న్యాయం చేకూర్చాలని కోరుతున్నారు. ఈ అంశంపై జిల్లా కలెక్టర్ ఏ విధంగా స్పందిస్తాడో వేచి చూడాల్సిందే?



## యువతకు క్రికెట్ కిట్లు అందజేత

రాయపర్తి,జూన్ 29(మేజర్ న్యూస్ సూర్య): మండలంలోని జగన్నాధపల్లి, ఊకల్, గ్రామంలోని యువకులకు ఆదివారం ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ఛైర్మన్, బి ఆర్ ఎస్ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి క్రికెట్ కిట్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత క్రీడలపై మక్కువ చూపాలని అన్నారు.క్రీడలతో స్నేహ భావం పెరుగుతుం దని అన్నారు. అనంతరం మండలంలోని సూర్య తండా,ఏకే తండా గ్రామాలలో ఇటీవల అనారోగ్యాలతో బాధపడుతున్న కుటుంబాలను పరామర్శించి ఆర్థిక సహాయాలు అందజేశారు.ఈ కార్యక్రమం లో బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మునావత్ నర్సింహ నాయక్,మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి,మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, పిఏసిఎస్ ఛైర్మన్ కుందూరు రామచంద్రారెడ్డి,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు,రాష్ట్ర ఎస్టీ యూనియన్ ఉపాధ్యక్షులు సురేందర్ రాథోడ్, ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ లేతాకుల రంగా రెడ్డి,మండల పార్టీ ముఖ్య నాయకులు బద్దం వేణుగోపాల్ రెడ్డి, లేతకుల మధుకర్ రెడ్డి,మాజీ ఎంపీటీసీ ఐత రాంచందర్,భాషబోయిన సుధాకర్, కుందూరు యాదగిరి రెడ్డి, పెరటి యాదవ రెడ్డి, గజావెల్లి ప్రసాద్, ఎండీ యూసఫ్, గబ్బేట యాకయ్య, సంకినేని ఎల్లస్వామి, చందు రామ్, చందు సతీష్, చిలువేరు సాయి గౌడ్, ఉబ్బని సింహాద్రి, పెద్దగోని జీవన్, ఐత రవి, చందు లక్ష్మన్, ఉబ్బని మధు, ఐత జంపి, పిరని రాజు, గారే నరేష్,దికొండ సంతోష్, కందుకూరి సమ్మయ్య, అడ్లూరి కుమార్ పార్టీ ముఖ్య నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం



హసన్పర్తి, జూన్ 29, మేజర్ న్యూస్ (సూర్య): 1989–1990 ఎస్ ఎస్ సి బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం రోజున అంగరంగవైభవంగా జరిగింది.ఈ ఆత్మీయ సమ్మేళనం సభ కు ఆత్మీయ సమ్మేళనం కన్వీనర్ ఎలుకరాజు సదానందం సభాధ్యక్షాత వహించగా ముఖ్య అతిథిగా జాతీయ ఉత్తమ ఉపాధ్యా అవార్డు గ్రహిత సముద్రాల రామ నర్సింహాచారి విచ్చేయగా అతిథులుగా చిదురాల రుద్రయ్య,శ్రీరాం రెడ్డి,నరేందర్ రెడ్డి,సమ్మారెడ్డి, నారాయణ, సాంబయ్య, రహీం, ధర్మారెడ్డి, పట్టాభి సార్లు విచ్చేయగా కార్యక్రమ సమన్వయ కర్తలుగా గుడికందుల సురేష్,ఉప్పుల సంపత్ వ్యవహారించారు. ఈ సందర్భంగా రామా నర్సింహా చారి మాట్లాడుతూ హాసన్ పర్తి పాఠశాల గౌరవం పెరగడానికి ప్రతి ఉపాధ్యాయుడు,విద్యార్థిని విద్యార్థుల కృషివుందని, సమాజం క్షేమం గా ఉండాలంటే విద్యారంగం ఉన్నత స్థాయి లో ఉండాలని అన్నారు.హాసన్ పర్తి గ్రామస్థులు ఆనాటి సర్పంచ్ గోపరాజు మంకయ్య,విద్యార్థుల తల్లిదండ్రుల కృషివల్ల పాఠశాల కీర్తిప్రతిష్టాలు పెరిగయాని ప్రతి విద్యార్థిని విద్యార్థి క్రమశిక్షణ,పట్టుదల,బాధ్యత గలిగివుండాలని, ప్రాథమిక దశ లో తరగతి గది లోనే విద్యార్థిలు తీర్చిదిద్దాలని,ప్రస్తుత కాలం లో తల్లిదండ్రులు పిల్లల పెంపకం పట్ల నిర్లక్ష్యం గా వ్యవహారిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేసారు,ప్రతి తల్లితండ్రులు పిల్లల పెంపకం లో ప్రత్యేక శ్రద్ధ వహించాలని, జాతి నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని రామా నర్సింహా చారి పిలుపునిచ్చారు,ఈ కార్యక్రమలో మాజీ సైనికులు తోట ప్రభాకర్, వెంగల శ్రీనివాస్,బత్తిని సుధీర్ ఘనం సన్మానించారు,ఈ కార్యక్రమం విజయం కావడానికి కృషిచేసిన ఎర్రగట్టు దేవస్థానం కమిటీ ఛైర్మన్ ఆరెల్లి వెంకట స్వామి,దండుగుడుం రాజ్ కుమార్, కదర్ల పరమేశ్వర చారి,మోతె సంపత్ రెడ్డి,మోటాపోతుల రాజు,మట్టెడ యుగేందర్, చాతల్ల సదానందం,నాగుల నాగేందర్ ,బోనగాని రమేష్, . దర్మవీర్,కోటి శ్యామ్ సుందర్ లను సన్మానిచ్చారు.

# అబద్ధపు హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ను ఓడించాలి



### మాజి మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

రాయపర్తి,జూన్ 29(మేజర్ న్యూస్ సూర్య):అబద్ధపు హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని రాబోయే ఎన్నికల్లో చిత్తుచిత్తుగా ఓడించాలని మాజి మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు.ఆదివారం మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మండలంలోని గన్నారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాజీడీ గజేందర్ రెడ్డి, యువజన నాయకులు ఐత ప్రవీణ్, పాడిచర్ల రాకేష్,మైలారం గ్రామానికి చెందిన మండల మాజీ ఎంపీపీ గుగులోత్ విజయ కాంగ్రెస్ పార్టీ నీ వీడి మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనపై తీవ్ర అసంతృప్తితో కాంగ్రెస్ నాయకులు బిఆర్ఎస్ లో చేరారని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అబద్దాల హామీలతో గద్దెనెక్కిౌదని అన్నారు.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ని ఓడించాలని అన్నారు.కాంగ్రెస్ పాలనలో రైతులు అరిగోసా పడుతున్నారని అన్నారు.ఈ కార్యక్రమం లో ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ఛైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి,మండల పార్టీ అధ్యక్షులు మునావత్ నర్సింహ నాయక్,మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి,మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, రాష్ట్ర ఎస్టీ యూనియన్ ఉపాధ్యక్షులు సురేందర్ రాథోడ్,ఫౌండేషన్ ప్రతినిధి లేతకుల రంగా రెడ్డి,మండల పార్టీ అధికార ప్రతినిధి తాళ్లపెల్లి సంతోష్ గౌడ్,లేతకుల మధుకర్ రెడ్డి,కుక్కల భాస్కర్, బెల్లి పెద్దాపురం, చందు నాయక్, ఉళ్లేంగుల సుధాకర్,తదితరులు పాల్గొన్నారు.

## చిన్నతూండ్ల గ్రామ కాంగ్రెస్ కార్యవర్గం ఎన్నిక



మల్హర్, జూన్ 29 మేజర్ న్యూస్ సూర్య : భూపాలపల్లి జిల్లా మల్హర్ రావు మండలంలోని చిన్నతూండ్ల గ్రామంలో ఆదివారం మండల మాజీ ఎంపీపీ చింతలపల్లి మలహల్ రావు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గడ్డం క్రాంతి ఆధ్వర్యంలో చిన్నతూండ్ల గ్రామ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామ అధ్యక్షులుగా పులిగంటి రాజయ్య, ఉపాధ్యక్షులుగా ఐలి చంద్రయ్య, ప్రదాన కార్యదర్శిగా గుంటి శ్రీనివాస్, అధికార ప్రతినిధిగా సుధమల్ల చందు, సంయుక్త కార్యదర్శిగా కోట లక్ష్మయ్య, కోశాధికారిగా పులి గంటి రాజబాపు, కార్యవర్గ సభ్యులుగా గుంటి జంపయ్య, సోషల్ మీడియా ఇంచార్జి కొత్తకొండ సుధీర్ ఎన్నికయ్యారు. నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు మాట్లాడుతూ పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తామని తెలిపారు. ఎన్నిక పరిశీలకులుగా వచ్చిన మాజీ ఎంపీపీ చింతలపల్లి మలహల్ రావు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గడ్డం క్రాంతి కి నూతన కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## గిరిజన మంత్రి సీతక్క పరువు, ప్రతిష్ఠను దెబ్బతీస్తే తగిన బుద్ది చెపుతాం

### మాజీ సర్పంచ్ ఇర్ప సునీల్ దొర



తాడ్వాయి జూన్ 29మేజర్ న్యూస్ సూర్య: గిరిజన మంత్రి సీతక్క పరువు ప్రతిష్ట దెబ్బ తీస్తే తగిన బుద్ధి చెబుతాం అని తాడ్వాయి మాజీ సర్పంచ్ ఇర్ప సునీల్ దొర అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ములుగు అడవుల్లో ఏముందని అదానీ,అంబానీలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రి సీతక్క కమీషన్లు అడుగుతారు.ఒక అడవి బిడ్డ సీతక్క అడవి అంటే మక్కువ అనవసరంగా ప్రత్యర్థి నాయకుల మాట విని కావాలని రేవంత్ రెడ్డి,సీతక్క తప్పుడు ఆరోపణలు ప్రచురించిన పత్రిక వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పాలన్నారు.ఘర్ ఆవాస్ యోజన పథకంతో తెలంగాణ రాష్ట్రంలో ఎన్ని ఇండ్లు ఇచ్చారో బీజేపీ పార్టీ సమాధానం చెప్పాలన్నారు.బీజేపీ పార్టీ ప్రతి సంవత్సరం ఇస్తానని చెప్పిన రెండు కోట్ల ఉద్యోగాలు ఏమయ్యాయి.ములుగు అడవుల్లో ఏమున్నాయి అని కమీషన్లు అడుగుతున్నారని అసత్య ఆరోపణలు చేస్తున్న వారు ఛత్తీస్ ఘడ్ అడవుల్లో ఉన్న ఖనిజ సంపద కోసం ఆపరేషన్ కగార్ పేరుతో అమాయకులైన నక్సలైట్లను మట్టుపెడుతున్న పార్టీ బీజేపీ పార్టీ పాకిస్తాన్ తీవ్రవాదులను అమెరికా అధ్యక్షుడు డొనాల్ ట్రంప్ చెప్తే యుద్ధం ఆపివేసిన మోదీ సర్కారు నేడు అమాయకులైన మావోయిస్టులను లాక్కొచ్చి చంపడం దారుణంన్నారు.అలాంటి ఆపరేషన్ కగార్ గురించి ప్రశ్నించలేని కొన్ని పత్రికలు కావాలని గిరిజన మహిళ సీతక్క లక్ష్యంగా చేసుకుని రాయడం దారుణం నిజంగా వారికి చిత్తశుద్ధి అనేది ఉంటే, నిజమైన ప్రజాస్వామ్యంలో పాత్రికేయులు ప్రశ్నించే గొంతుకలుగా పని చేస్తే ఆపరేషన్ కగార్ గురించి ఎందుకు రాయట్లేదు. గిరిజన మహిళ సీతక్క మీద విరుచుకుపడే పత్రికలకు వెలిశాల గాజర్ల రవి కాల్చివేతలు కనబడట్లేద ములుగు అడవులను అదానీ,అంబానీలకు గిరిజన పుత్రిక సీతక్క మీద ఇలాంటి చిల్లర రాజకీయాలు ఇకనైనా మానుకోవాలి అని ప్రతిపక్ష నాయకులకు హెచ్చరికలు జారీ చేశారు. ఛత్తీస్ ఘడ్ అడవుల్లో ఖనిజ సంపద కోసం మారణకాండ సృష్టిస్తున్న బీజేపీ పార్టీ ఆపరేషన్ కగార్ ని నిలిపివేసేలా పత్రికలు పని చేయాలని కోరారు.

## విశ్వహిందూ పరిషత్ ఆవిర్భవా దినోత్సవం

# ఘనంగా నిర్వహించాలి



స్టేషన్ ఘనపూర్,జూన్ 29, మేజర్ న్యూస్(సూర్య): జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ డివిజన్ కేంద్రంలోని శ్రీ తిరుమలనాథ దేవాలయంలో విశ్వహిందూ పరిషత్, బజరంగ్ దళ్ స్టే ఘనపూర్ ప్రఖండ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించడం జరిగింది. భజరంగ్ దళ్ జనగామ జిల్లా ప్రముఖ్ గోనెల రమేష్ అధ్యక్షతన ఆదివారం జరిగిన ఈ సమావేశానికి స్టేషన్ ఘనపూర్ ప్రఖండ ప్రభారీ బచ్చు బాల నారాయణ ముఖ్య అతిధిగా పాల్గోన్నారు.ఈ సమావేశంలో రానున్న శ్రీ కృష్ణ జన్మష్టమికి విశ్వహిందూ పరిషత్ ఆవిర్భావం జరిగి 60సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భగా జిల్లా లోని అన్ని మండల కేంద్రాలలో విశ్వహిందు పరిషత్ , బజరంగ్ దళ్ కార్యకర్తలు అన్ని గ్రామాలలో ఈ కార్యక్రమం జరిగేలా చూడాలని నిర్ణంచడం జరిగింది.అదే విదంగా విహెచ్పి, బజరంగ్ దళ్ లేని గ్రామలలో నూతన గ్రామ కమిటీ, కార్యకర్తల నీయుక్తి చేయాలనీ నిర్ణయించారు. అలాగే బజరంగ్ దళ్ స్టేషన్ ఘనపూర్ ప్రఖండ నివాసి వర్గ గురించి చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్టేషన్ ఘనపూర్ ప్రఖండ విశ్వహిందూ పరిషత్ అధ్యక్షులు కురోజు సదానంద చారి, కార్యదర్శి కత్తి శ్రీనివాస్, బజరంగ్ దళ్ జనగామ జిల్లా సురక్ష ప్రముఖ్ ఇనుగాల గణేష్ రెడ్డి, బజరంగ్ దళ్ మండల కన్వీనర్ కందుకూరి వేణు, చిల్పూర్ బజరంగ్ దళ్ మండల కన్వీనర్ పెసరు అనిల్, బజరంగ్ దళ్ స్టేషన్ ఘనపూర్ టౌన్ కన్వీనర్ నక్క శ్రీకాంత్, బజరంగ్ దళ్ కార్యకర్తలు లంక శివ, మేడ విష్ణు, బొక్క రణదీప్ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్రం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను

# తక్షణమే రద్దు చేయాలి




### కనీస వేతన చట్టాన్ని అమలు చేయాలి

### సీపీఐ హనుమకొండ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి

హనుమకొండ , జూన్ 29, మేజర్ న్యూస్ సూర్య: కార్పొరేట్ శక్తులకు అనుకూల నిర్ణయాలను తీసుకుంటూ కార్మికులకు తీవ్ర ఇబ్బందులు చేస్తున్న కేంద్ర ప్రభుత్వాన్ని ఎండ కట్టాలని, కార్మికులకు వ్యతిరేకంగా తీసుకు వచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని సిపిఐ హనుమకొండ జిల్లా కార్యదర్శి కర్రే బిక్షపతి అన్నారు. ఆదివారం సిపిఐ జిల్లా కార్యాలయంలో ఏఐటీయూసి జిల్లా ఆఫీస్ బేరర్ ల సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం కార్పొరేట్ కంపెనీలకు అనుకూల నిర్ణయాలు చేస్తూ నాలుగు లేబర్ కోడ్ లను తీసుకువచ్చి కార్మిక హక్కులను కాలరాస్తున్నదన్నారు. 8 గంటల పని విధానాన్ని కాకుండా చూడడం, యజమాన్యం తమకి ఇష్టం వచ్చిన రీతిలో పనిగంటల విధానాన్ని తీసుకువచ్చే విధంగా చూడడం లాంటి కేంద్ర ప్రభుత్వం విధానాలను ఎండగట్టాలని, కేంద్ర ప్రభుత్వం 44 లేబర్ చట్టాలను నిర్వీరం చేసి నాలుగు లేబర్ కోడ్ లుగా మార్చడానికి కార్మికులను తీవ్ర ఇబ్బందులకు గురి చేయడంలో భాగమేనని అన్నారు. మధ్యాహ్న భోజన కార్మికులు కనీస వేతనాలు అందక అప్పులు పాలై వెట్టిచాకిరి చేస్తున్నా ప్రభుత్వాలు పట్టించుకోవడంలో నిర్లక్ష్యం చేస్తున్నాయని, కార్మికులు పనిచేసే కేంద్రాలలో సామాజిక భద్రత కల్పించి కార్మికులందరికీ వెల్ఫర్ బోర్డు ఏర్పాటు చేసి 50 సంవత్సరాలు నిండిన వయోవృద్ధులకు రూ. 9000 పెన్షన్ ఇవ్వాలని, ప్రమాదంలో మరణించిన కార్మికులకు 25 లక్షల రూపాయలు ఇవ్వాలని, కనీస వేతనాలు అందని కార్మికులందరికీ ఇందిరమ్మ ఇళ్లు, ఇళ్ల స్థలాలు,గుర్తింపు కార్డులు, ఈఎస్ఐ, పిఎఫ్ ఇన్సూరెన్స్ ల సౌకర్యం అందించాలని అన్నారు.

దేశవ్యాప్తంగా జూలై 9న సమ్మెకు సిపిఐ మద్దతు ఇస్తున్నదని సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రే బిక్షపతి తెలిపారు. రాష్ట్రంలో ఉపాధి కోల్పోయి ఆటో కార్మికులు దుర్భర జీవితం గడుపుతున్నారని, వారికి రాష్ట్ర ప్రభుత్వం సంవత్సరానికి 12 వేల రూపాయలు అందిస్తామని చెప్పి అమలు చేయడంలో నిర్లక్ష్యం చేస్తున్నదని, గ్రామపంచాయతీ కార్మికులకు వేతనాలు సకాలంలో చెల్లించాలని, కనీస వేతన చట్టం అమలు చేసి కార్మికులను ఆదుకోవాలని కోరారు. ఈ సమావేశానికి బత్తిని సదానందం అధ్యక్షత వహించగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి జక్కు రాజ్ గౌడ్, రాజేష్ ఖన్నా, దుర్గా ప్రసాద్, అశోక్, రాస మల్ల కుమార్, గుంటి రాజేందర్, రాము, పూర్ణచందర్ తదితరులు పాల్గొన్నారు.



## శ్రీనివాస్ మృతి

## కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు

### భౌతిక కాయానికి నివాళులు అర్పించిన నేతలు

కాటారం, జూన్ 29 , మేజర్ సూర్య న్యూస్: దామెరకుంట గ్రామానికి చెందిన యూత్ కాంగ్రెస్ ఉప అధ్యక్షుడు పసుల శ్రీనివాస్ గుండె పోటుతో మృతి చెందడం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని మాజీ ఎంపీపీ పథకాన్ని సమ్మయ్య, నియోజకవర్గ యూత్ అధ్యక్షులు చీమల సందీప్ పేర్కొన్నారు. దామరకుంట గ్రామంలో పసుల శ్రీనివాస్ ఆదివారం మృతిచెందగా విషయం తెలిసిన వెంటనే డివిజన్ యూత్ అధ్యక్షులు చీమల సందీప్, మాజీ ఎంపీపీ పంతకాని సమ్మయ్య, మాజీ సర్పంచ్ బసాని రఘువీర్, కాంగ్రెస్ నాయకులు ఆకుల చెందు,కుమార్, అరిగెల వెంకట రాజం, శివ సాయి కృష్ణ రెడ్డి, ,ముద్దం బాపు యాదవ్, కొడి ప్రవీణ్, కొడి రమేష్, జిల్లెల లింగయ్యలు, శ్రీనివాస్ కుటుంబ సభ్యులను పరామర్శించారు.

## బాలాజీ మొబైల్ షాపును ప్రారంభించిన

## డాక్టర్ పగడాల కాళీ ప్రసాద్ రావు



పరకాల, జూన్ 29, మేజర్ న్యూస్ సూర్య: పరకాల పట్టణంలోని హుజురాబాద్ రోడ్ లో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ బాలాజీ మొబైల్స్ షాపు ను ఆదివారం పరకాల నియోజకవర్గ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే డాక్టర్ పగడాల కాళీ ప్రసాద్ రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో పరకాల పట్టణ బిజెపి అధ్యక్షులు గాజుల నిరంజన్, పట్టణ ప్రధాన కార్యదర్శులు సంఘ పురుషోత్తం, పాలకుర్తి తిరుపతి, నాయకులు బాసాని సోమరాజు పటేల్, వెనిశెట్టి శారద, మేకల రాజవీరు, పచ్చిక శంకర్ రెడ్డి, దండు సురేష్, కానుగుల గోపీనాథ్, సారంగ నరేష్, ఆర్ పి సంగీత తదితరులు పాల్గొన్నారు.

## నేడు నిర్వహించే డయల్ యువర్ డిపో మేనేజర్

## కార్యక్రమంలో పాల్గొని సలహాలు సూచనలు అందజేయండి

### పరకాల డిపో మేనేజర్ ఎం రవిచంద్ర



పరకాల, జూన్ 29, మేజర్ న్యూస్ సూర్య: నేడు డయల్ యువర్ డిపో మేనేజర్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని పరకాల డిపో మేనేజర్ ఎం రవిచంద్ర తెలిపారు. నేడు (సోమవారం) మధ్యాహ్నం 3 గంటల నుంచి 4 గంటల వరకు నిర్వహించే డయల్ యువర్ డిపో మేనేజర్ కార్యక్రమంలో పరకాల డిపో పరిధిలోని వివిధ మండలాల ప్రజలు, వ్యాపారస్తులు, ఉద్యోగులు, విద్యార్థులు పాల్గొని అమూల్యమైన సలహాలు సూచనలు అందజేయాలని డిఎం కోరారు. మొబైల్ నెంబర్ 966919190 కు డయల్ చేసి ఆర్టీసీ అభివృద్ధికి అమూల్యమైన సలహాలు సూచన అందజేయాలని డీఎం రవి చందర్ తెలిపారు.

# విద్యతోనే ప్రపంచాన్ని జయించవచ్చు

### పేదరికం చదువుకు అడ్డు కాదు

### వెలమ విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు

హనుమకొండ, జూన్ 29, మేజర్ న్యూస్ సూర్య : వెలమ సంక్షేమ సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్వర్యంలో వెలమ విద్యార్థులకు ప్రతిభ పురస్కారాలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. నూతన కార్యవర్గ అధ్యక్షులు డాక్టర్ నడిపెల్లి వెంకటేశ్వర్ రావు అధ్యక్షన జరిగిన సమావేశంలో టెన్త్, ఇంటర్ , ఆపై చదువుతున్న ఉన్నత విద్యలో ఉత్తమ మార్కులు, ర్యాంకులు సాధించిన 70మంది ప్రతిభ గల విద్యార్థిని, విద్యార్థులకు అతిధుల సమక్షంలో మెమంటో,శాలువతో ఘనంగా సన్మానించారు. విద్యార్థుల తల్లిదండ్రులను సైతం సన్మానించారు. ముఖ్య అతిధి ప్రొఫెసర్ తక్కల్లపెల్లి దయాకర్ రావు మాట్లాడుతూ విద్యతోనే ప్రపంచాన్ని జయించవచ్చునని, పేదరికం చదువుకు అడ్డుకాదని ,ప్రతిభను చాటుతూ ,అందరికి ఆదర్శంగా నిలువాలని విద్యారులకు సూచించారు. రిటైర్డ్ ఎస్ఈ నాగేందర్ రావు





మాట్లాడుతూ వెలమ కులస్తులు ఒకరికి ఒకరు చేదోడు వాదోడుగా ఉండాలన్నారు. అధ్యక్షులు నడిపెల్లి వెంకటేశ్వర్ రావు మాట్లాడుతూ వెలమ సంక్షేమ సంఘ అభివృద్ధికి తీసుకున్న నిర్ణయాలు, అమలు చేయబోయే కార్యక్రమాలను ఒక్కొక్కటిగా వివరించారు. వెలమ బంధువులకు సంఘం ఎల్లవేళలా అండగా ఉంటుందని , ఇందుకు విద్యార్థులకు ప్రతిభ పురస్కారాలు , బాలికలకు హాస్టల్, నిరుపేద మెరిట్ విద్యార్థులకు స్కాలర్ షిప్ లు , వృద్ధాశ్రమ నిర్వహణను సంఘం ద్వారా చేపట్టడం జరుగుతుందన్నారు. దాతలు ముందుకు వస్తే బహుముఖ కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. కార్యక్రమంలో మురళీధర్ రావు ,కాసుల రవి కుమార్, ఉపాధ్యక్షులు తక్కల్లపెల్లి రవీందర్ రావు , పిన్నింటి బాలచందర్ రావు, తక్కల్లపెల్లి శ్యామ్ సుందర్ రావు,కోశాధికారి సిద్దారి స్వామి రావు ,సహాయ కార్యదర్శి విద్యాసాగర్ రావు,కార్యవర్గ సభ్యులు జయశ్రీ, గోపాలరావు, శ్రీనివాస్ రావు, ప్రభాకర్ రావు,గండ్ర గోపాల్ రావు,అమృతరావు, పామెర సుభాష్ రావు,మహేష్ కుమార్,వేణు గోపాల్ రావు కొలుగూరి తదితరులు పాల్గొన్నారు





# పులిగిల్ల పాఠశాలలో పూర్వ విద్యార్థుల సమావేశం

పరకాల, జూన్ 29, మేజర్ న్యూస్ సూర్య: పులిగిల్ల ప్రాథమికోన్నత పాఠశాలలో 200 08 విద్యా సంవత్సరంలో ఏడవ తరగతి పూర్తి చేసిన పూర్వ విద్యార్థుల సమావేశం అంగరంగ వైభవంగా జరిగింది. పూర్వ విద్యార్థులు దీపక్ మౌనిక గతం లో మరణించి నందున వారి ఆత్మకు శాంతి కలగాలని మౌనం పాటించారు. ఈ కార్యక్రమానికి అప్పుడి పూర్వ విద్యార్థులు పెద్ద ఎత్తున హాజరై పూర్వ ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించి వారి సేవలను కొనియాడారు. 17 సంవత్సరాల తర్వాత జరిగిన ఈ సమావేశంలో అప్పటి పూర్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు కోరే బిక్షపతి మాట్లాడుతూ అన్ని వృత్తుల్లో కెల్లా ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనదని, వృత్తిలో ఉన్న గౌరవం మరేవృత్తిలో లేదన్నారు. 2007 08 విద్యా సంవత్సరంలో ఏడవ తరగతి పూర్తి చేసిన విద్యార్థులు వివిధ రంగాల్లో స్థిరపడడం అభినందనీయం అన్నారు. కలసివుంటే కలదు సుఖమని విద్యార్థులందరూ ఒకరి కష్ట సుఖాల్లోమరొకరు పాలుపంచుకుంటూ పాఠశాల గ్రామ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. అప్పటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. అప్పటి టీచర్లను పూర్వ విద్యార్థులు శాలువా మేమెంటో లతో ఘనంగా సన్మానించారు . ఆటలు పాటలతో కార్యక్రమము సందడిగా సాగింది. అప్పటి టీచర్లు ఎక్కటి దేవేందర్ రెడ్డి, కామిడి సతీష్ రెడ్డి ,ఇనుగాల కవిత ,రాజ్య లక్ష్మి, వసంత రాణి ,ఎం రామయ్య ,అంగన్వాడీ టీచర్ రాజేశ్వరి, సాంబయ్య లు పాల్గొనగా పూర్వ విద్యార్థులు శివ కృష్ణ, శిరీష, మౌనిక, ముత్యం రావు ,ప్రవీణ్, శ్రీవీణ ,చైతన్య, మాధురి, ఆరిఫ్, హరీష్ ,అన్వర్ , కర్ణాకర్, అఫ్రోజ్, వెంకటేష్, నవీన, ఊహ ,సబిత తదితరులు పాల్గొన్నారు





## మృతుడి కుటుంబాలకు పరామర్శ



పరకాల, జూన్ 29, మేజర్ న్యూస్ సూర్య: అనారోగ్యంతో మృతి చెందిన లక్ష్మీ, వీరమ్మ ల కుటుంబ సభ్యులను ఆదివారం పరకాల కాంటెస్ట్ ఎమ్మెల్యే డాక్టర్ పగడాల కాళీ ప్రసాద్ రావు పరామర్శించారు. అదేవిధంగా పరకాల పట్టణంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన జంపయ్య భార్య లక్ష్మి, మాదారం కాలనీ లో గుండెల్లి సదన్ తల్లి గుండెల్లి వీరమ్మ కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపి ఆర్థిక సాయం అందించారు. ఆయన వెంట బిజెపి పరకాల పట్టణ అధ్యక్షులు గాజులు నిరంజన్, బిజెపి నాయకులు మార్త రాజభద్రయ్య,బాసాని సోమరాజు,పట్టణ ప్రధాన కార్యదర్శులు సంగా పురుషోత్తం, పాలకుర్తి తిరుపతి, మహిళా నాయకురాలు వెనిశెట్టి శారద తదితరులు పాల్గొన్నారు.

## ఎనుమాముల వాటర్ ట్యాంక్ ని పరిశీలించిన ఎమ్మెల్యే నాగరాజు



ఏనుమాముల, జూన్ 29, మేజర్ న్యూస్ సూర్య: గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 14వ డివిజన్ లో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు పాల్గొన అనంతరం ఏనుమాముల వాటర్ ట్యాంక్ శిథిలావస్థలో ఉందని స్థానిక నాయకుల సమాచారం మేరకు వాటర్ ట్యాంక్ ను పరిశీలించి త్వరలోనే అధికారులతో మాట్లాడి నూతన వాటర్ ట్యాంక్ నిర్మాణం కోసం కృషి చేస్తానని తెలిపారు. ఎనుమాముల పాత గ్రామ పంచాయితీ భవనాన్ని సందర్శించి మరమ్మత్తులు చేయిస్తానని హామీ ఇచ్చారు. గ్రామంలోని పలు సమస్యలను మీద చర్చించి త్వరితగతన సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో స్థానిక డివిజన్ కార్పొరేటర్ తూర్పాటి సులోచన సారయ్య, డివిజన్ అధ్యక్షుడు సయ్యద్ ఇంతియాజ్, అధ్యక్షుడు సౌరం చిన్నయ్య ,ఇందిరమ్మ కమిటీ సభ్యురాలు సౌరం బుచ్చమ్మ తో పాటు డివిజన్ గ్రామ స్థాయి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# మెడికల్ డీ కోడింగ్ వర్క్ షాప్ ప్రారంభించిన పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి



### ఈ అవకాశాన్ని యువత సద్వినియోగం చేసుకోవాలి వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

హనుమకొండ, జూన్ 29, మేజర్ న్యూస్ సూర్య: హన్మకొండ అంబెడ్కకర్ భవన్ లో నిర్వహించిన మెడికల్ డీ-కోడింగ్ వర్క్ షాప్ ను పశ్చిమ నియొజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి ముఖ్య అతిదిగా హజరై ప్రారంబించారు. ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ వరంగల్ నగరంలో ఇలా ఒక గొప్ప మెగా వర్క్షాప్ జరుగుతుండటం గర్వంగా ఉందని, మెడికల్ డీ-కోడింగ్ అనేది ఇప్పుడు ప్రపంచ వ్యాప్తంగా చాలా పెద్ద కెరీర్ మార్గం అవుతోందన్నారు. ఇండియా నుంచే యూఎస్, యూకే లాంటి దేశాలకు కోడ్ చేసే అవకాశం పొందుతున్నారని ఇదే డిజిటల్ ఇండియా శక్తి అని అన్నారు. థాట్ ఫ్లోస్ వంటి అకాడమీ ఇప్పటి వరకు 30 వేలం మందికి పైగా విద్యార్థుల భవిష్యత్తును నిర్మించిందని, ఇది గర్వించదగిన విషయమన్నారు. ఈ రోజు మీరు తీసుకున్న ఈ ఒక అడుగు, రేపటి గొప్ప కెరీర్కు మొదటి మెట్టు అవుతుందని అన్నారు. కార్యక్రమం నిర్వాహకులైన థాట్ ఫ్లోస్ టీమ్ని అభినందించి ఇలాంటి కార్యక్రమాలకు తమ సహకారం ఎల్లవేళలా




ఉంటుందని అన్నారు, ఈ సదవకాశాన్ని సద్వినియొగం చేసుకోవాలని విద్యార్థులను కోరారు. కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ నాయకులు నాయిని లక్ష్మా రెడ్డి, బంక సంపత్, బంక సరళ, విష్ణు వర్ధన్ రెడ్డి, బంక సతీష్, యూత్ నాయకులు కేతిడి దీపక్ రెడ్డి, రాహుల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కోగిల ప్రశస్తా గ్రేసి కర్ణవేదన కార్యక్రమంలో పాల్గొని ఆశీర్వదించిన ఎమ్మెల్యే నాగరాజు



ఎనుమాముల, జూన్ 29, మేజర్ న్యూస్ సూర్య: గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 14వ డివిజన్ ఎనుమాముల గ్రామానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్త కోగిల సుధాకర్ కుమార్తె కోగిల ప్రశస్తా గ్రేసి కర్ణవేదన కార్యక్రమంలో ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు. కార్యక్రమంలో 14వ డివిజన్ అధ్యక్షుడు సయ్యద్ ఇంతియాజ్, గ్రామ పార్టీ అధ్యక్షుడు సౌరం చిన్నయ్య, ఇందిరమ్మ కమిటీ సభ్యురాలు సౌరం బుచ్చమ్మ, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.




## పెద్దమ్మ తల్లి హిల్స్ కాలనీ, మై హోమ్ డ్రీమ్ వెల్ఫేర్ స్వాగత ద్వారం మరియు గల్లీ పలకమును ప్రారంభించిన జక్కుల

కాజీపేట జూన్ 29 మేజర్ న్యూస్ (సూర్య) కాజీపేట పట్టణం లోని 62వ డివిజన్ లో గల సోమిడి ప్రాంతంలో పెద్దమ్మ తల్లి హిల్స్ కాలనీ మై హోమ్ డ్రీమ్స్ స్వాగత ద్వారాం, ఆ వీధి పలకాన్ని ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్థానిక కార్పొరేటర్ జక్కుల రవీందర్ యాదవ్ హాజరై ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో 63వ డివిజన్ కార్పొరేటర్ సయ్యద్ విజయశ్రీ రజాలి, కాలనీ అధ్యక్షులు ఏ సూర్యనారాయణ, కోశాధికారి ఏం జగన్నాథం, ప్రధాన కార్యదర్శి కె సందీప్ రాజ్, ఉపాధ్యక్షులు పిఎం ఖాన్, పి శ్రీకాంత్ రెడ్డి, సహాయక కార్యదర్శులు పి కిషోర్ రెడ్డి, డి రమేష్ బాబు, సభ్యులు కే సుధాకర్, కే ప్రవీణ్, డాక్టర్ ఎస్ నాగరాజు, కే వెంకటేశ్వర్లు, కే మోహన్ కుమార్, కే సాయి చరణ్ మరియు కాలనీ పెద్దలు హాజరయ్యారు.

## ఏకే విశ్వనాథరెడ్డికి ఘన నివాళి



భీమదేవరపల్లి, జూన్ 29 (మేజర్ న్యూస్ సూర్య):సహకార స్ఫూర్తి ప్రదాతగా పేరుగాంచిన అలిగిరెడ్డి కాశీ విశ్వనాథరెడ్డి కి ఆదివారం ఘనంగా నివాళులర్పించారు. భీమదేవరపల్లి మండలంలోని ముల్కనూర్ సహకార గ్రామీణ పరపతి సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు ఏకే విశ్వనాథరెడ్డి 39వ వర్ధంతిని పురస్కరించుకొని సంఘ ప్రధాన కార్యాలయంలో సంతాప సభను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షులు అలిగిరెడ్డి ప్రవీణ్ రెడ్డి ఆయన కాంస్య విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కాశీ విశ్వనాథ రెడ్డి సహకార రంగంలో చేసిన సేవలను కొనియాడారు. సంఘం అభివృద్ధికి ఆయన ఎనలేని కృషి చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో జనరల్ మేనేజర్ మార్పాటి రాం రెడ్డి, ఉపాధ్యక్షులు కడారి ఆదాం, కార్యవర్గ సభ్యులు కనుకయ్య, జైపాల్ రెడ్డి, భాగ్య, వీరయ్య, రాములు, మూగయ్య, కనకమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్యంలో ప్రజలే ప్రభువులు

### కేసముద్రం మున్సిపాలిటీ అభివృద్ధి పనులపై స్పష్టమైన నిర్ణయం తీసుకోవాలి

### నేషనల్ హ్యూమన్ రైట్స్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పానుగంటి విష్ణువర్ధన్



కేసముద్రం, జూన్ 29: తెలంగాణ రాష్ట్రంలో గడిచిన గత పదేళ్ల ఆర్థిక,సామాజిక దోపిడీకి చరమగీతం పాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటుహక్కు అనే ఆయుధంతో అధికార మార్పుతోనే అభివృద్ధి సాధ్యమని భావించిన రాష్ట్ర ప్రజలకు రేవంత్ సర్కార్ అరచేతిలో వైకుంఠం చూపిస్తోందని జాతీయ మానవ హక్కుల న్యాయ సేవా సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పానుగంటి విష్ణువర్ధన్ అన్నారు.ఆదివారం కేసముద్రం మున్సిపాలిటీ కేంద్రంలో పత్రిక ప్రకటన విడుదల చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో నిరంకుశ పాలనతో విసిగిపోయిన అన్ని వర్గాల ప్రజలకు ప్రస్తుత ప్రజాప్రభుత్వం ఒరగబెట్టిందేమి లేదని విమర్శించారు.ఆరు గ్యారెంటీల పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రేస్ పార్టీకి అధికారం మూన్నాళ్ల ముచ్చటగానే మిగులుతుందని,నిరుపేద ప్రజలకు అందించాల్సిన సంక్షేమ పథకాలను అధికారంలో ఉన్న పార్టీలకు వలస వచ్చే చోటా మోటా నాయకుల సూచనలతో కేటాయిస్తూ నిరుపేదలకు అన్యాయం చేస్తున్నారని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధం గా మంత్రివర్గం లోని మంత్రులకు సమన్వయం లేక ఎప్పుడు ఏ ప్రకటన లు చేస్తున్నారో వారికే తెలియని దౌర్భాగ్య పరిస్థితుల్లో ఉన్నారని అన్నారు.కేసముద్రం మున్సిపాలిటీ కేంద్రం గా ఏర్పాటుచేయవద్దని ప్రజాప్రయోజనార్ధం గతంలోనే ప్రజాప్రతిని ధులకు,అధికారులకు పత్రికా ముఖంగా తమ వైఖరి తెలియజేశామని ఆయన అన్నారు.గత పదేళ్ల పాలనలో గుర్తుకురాని అభివృద్ధి ఎవరి జేబులు నింపడానికి,నింపు కోవడానికి అని విష్ణువర్ధన్ ప్రశ్నించారు. కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలో దినసరి కూలీలుగా చిన్నచిన్న వ్యాపారాలు చేసుకుని జీవించే ప్రజల జీవనోపాధి ని దెబ్బతీసేవిధంగా నాయకుల,అధికారుల పనితీరు ఉందని ఆయన ఆరోపించారు. తక్షణమే కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలో రోడ్డు విస్తరణ పనులను ప్రజామోదంగా చేస్తే మంచిదని లేని పక్షంలో ఖచ్చితంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో అధికార పార్టీకి ప్రజల చేతిలో గుణపాఠం తప్పదని విష్ణువర్ధన్ పేర్కొన్నారు.

# బాధిత కుటుంబాలకు బిఆర్ఎస్ అండగా ఉంటుంది



### బారాస జిల్లా అధ్యక్షులు కవిత

నెల్లికుదురు జూన్ 29 మేజర్ న్యూస్ (సూర్య) బారాస కుటుంబ సభ్యులకు బిఆర్ఎస్ అండగా ఉంటుందని బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు మాలోతు కవిత అన్నారు. ఆదివారం మండలంలోని నైనాలలోమాజీ సర్పంచ్ పెరుమాండ్ల నరసయ్య సతీమణి అమృతమ్మ ఇటీవల మృతి చెందగా మహబూబాబాద్ జిల్లా బారాస అధ్యక్షురాలు మాజీ పార్లమెంట్ సభ్యులు మాలోత్ కవిత అమృతమ్మ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించికుటుంబసభ్యులకు మనోధైర్యాన్ని చెప్పి ప్రగాఢసానుభూతితెలిపారు.వారితో మాజీ జెడ్పిటిసి మేకపోతుల శ్రీనివాస్ రెడ్డి, బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు పెరుమాండ్ల ఉపేందర్,బిఆర్ఎస్ సీనియర్ నాయకులు చిర్ర శ్రీనివాస్,దండంపెల్లి వెంకటసాయిలు,సుమన్ ,పెరుమాండ్ల తిలక్,బత్తినిఅజయ్ కుమార్, పెరుమాండ్లసూరయ్య, నగేష్,ఆకులగణేష్,కపిలాబాయినరసింహమూర్తి, సురేష్,కొమురయ్యతదితరులుఉన్నారు.

# ప్రధాని మన్ కీ బాత్ వీక్షించిన బీజేపీ మండల నాయకులు



కేసముద్రం, జూన్ 29:భారతీయ జనతా పార్టీ కేసముద్రం మండల అధ్యక్షుడు ఉప్పునూతల రమేష్ అధ్యక్షతన టీవీలో ప్రధాని నరేంద్ర మోడీ ఆదివారం నిర్వహించిన మన్ కీ బాత్ కార్యక్రమాన్ని జిల్లా కోశాధికారి వోలం శ్రీనివాస్, బోగోజు నాగేశ్వర చారి,గాంతి వెంకట్ రెడ్డి, మంచన శంకర రావు, తేరాల సమ్మయ్య తదితర నాయకులతో కలిసి వీక్షించారు.కార్యక్రమ అనంతరం మండల అధ్యక్షుడు ఉప్పునూతల రమేష్ మాట్లాడుతూ.. ప్రధాని మోడీ మన్ కీ బాత్ లో ప్రధాని మోడీ అంతర్జాతీయ యోగా దినోత్సవ విజయం గురించి, ప్రపంచ వ్యాప్తంగా యోగా కార్యక్రమాల్లో ప్రజలు ఉత్సాహంగా పాల్గొనడం గురించి మాట్లాడినట్లు తెలిపారు.యాత్రికులు చేపట్టిన పవిత్ర యాత్రలు, అత్యవసర పరిస్థితి విధించడం, స్వయం సహాయక బృందాల నుండి మహిళల విజయం, ప్రకృతి రక్షణ యొక్క ప్రాముఖ్యత వంటి అనేక ఆకర్షణీయ మైన అంశాలపై ఆయన మనోభావాలను పంచుకున్నట్లు తెలిపారు. భారతదేశం నుండి తీసుకువెళ్లి వియత్నాంలో పూజించబడిన భగవాన్ బుద్ధుని పవిత్ర అవ శేషాలను ప్రధాని హైలైట్ చేశారని, అత్యవసర పరిస్థితిని గుర్తుచేసుకు న్నారని, రాజ్యాంగ పరిరక్షకులకు వందనం చేసినట్లు తెలిపారు. పదకొండు సంవత్సరాల అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల వద్దకు తీసుకెళ్లాల ని ప్రధాని మోదీ కోరినట్లు ఉప్పునూతల రమేష్ తెలిపారు.

# ఎలక్ట్రికల్ రంగంలో బెస్ట్ పెర్ఫార్మన్స్ అవార్డు అందుకున్న నాల్ల వీరన్నకు అభినందనలు.



### -బయ్యారం ఎలక్ట్రికల్ అసోసియేషన్.

బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య జూన్ 29.మానుకోట జిల్లా కేంద్రంలో కాక చుట్టుపక్క ప్రాంతాలకు సుపరిచితుడు ఎలక్ట్రికల్ రంగ దిగ్గజం గత 30 సంవత్సరాల నుండి ఎలక్ట్రికల్ రంగంలో సుదీర్ఘ అనుభవం కలిగిన నాల్ల వీరన్నకు రైతులకు అందించిన నాణ్యమైన సేవలకు గుర్తింపు గాను తెలంగాణ రాష్ట్రంలో మూడవ స్థానంలో, మానుకోట జిల్లాలో ప్రథమ స్థానంలో నిలిపిన సందర్బంగా నాల్ల వీరన్నకు బెస్ట్ పెర్ఫార్మన్స్ అవార్డు దక్కింది.ఈ సందర్బంగా బయ్యారం ఎలక్ట్రికల్ అసోసియేషన్ తరపున నాల్లా వీరన్నకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమం సికింద్రాబాద్ లోని సిఆర్ఐ తెలంగాణ రాష్ట్ర డీలర్ల సమావేశంలో మానుకోట జిల్లాకు చెందిన నాల్ల వీరన్న కి బెస్ట్ పెర్ఫార్మన్స్ అవార్డు దక్కింది.ఈ అవార్డు సిఆర్ఐ పంపు జోనల్ మేనేజర్ మధుసూదన్, తెలంగాణ రీజియన్ మేనేజర్ శ్రీనివాస్, మహేందర్,రాము,సురేష్,సునీల్ తదితరులు అందించారు.తెలంగాణ రాష్ట్రంలో కెల్లా సిఆర్ఐ సేవలను రైతులకు నమ్మకమైన నాణ్యమైన వస్తువులను జిల్లా వ్యాప్తంగా అందించినందుకు గాను సేల్స్ విభాగంలో అగ్రగామిగా ఉండడంతో అవార్డు అందించినట్లు సిఆర్ఐ అధినేతలు తెలిపారు. ఈ సందర్భంగా అవార్డు గ్రహీత నాళ్ల వీరన్న మాట్లాడుతూ గత 30 సంవత్సరాల నుండి రైతులకు నాణ్యమైన సేవలు ఇస్తున్నామని వారి శ్రేయస్సు మా శ్రేయస్సుగా భావించి వారికి సకాలంలో అందుబాటులో సరసమైన ధరలకే మోటర్లు,ఎలక్ట్రికల్ సామాగ్రి అందించామని భవిష్యత్తులో ఇంకా విస్తృత సేవలు చేస్తామని ఈ అవార్డు దక్కినందుకు చాలా సంతోషంగా ఉందని ఆయన అన్నారు. దీనితో అవార్డు దక్కిన అవార్డు గ్రహీతకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న సిఆర్ఐ డీలర్లు ఎలక్ట్రికల్ దుకాణదారుల యాజమాన్లు తన స్నేహితులు శ్రేయోభిలాషులు ఆర్యవైశ్య ప్రముఖులు శుభాకాంక్షలు తెలియజేశారు.

## కేటీఆర్ పై వ్యక్తిగత హననం చేస్తే చూస్తూ ఊరుకోం.. కేటీఆర్ సేన జిల్లా అధ్యక్షుడు వాంకుడొత్ తరుణ్ నాయక్..



కేసముద్రం, జూన్ 29:తెలంగాణను ఏర్పాటుచేసిన ఉద్యమ కుటుంబంపై కుట్రలు పన్ని, రాజకీయ ప్రయోజనాల కోసం తెలంగాణ వ్యతిరేక శక్తులు అంతా కలిసి దాడికి దిగుతున్నాయని కేటీఆర్ సేన మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు వాంకుడోత్ తరుణ్ నాయక్ అన్నారు. ఆదివారం తరుణ్ నాయక్ మాట్లాడుతూ.. రాష్ట్ర అభివృద్ధి ప్రతీకగా మారిన కేటీఆర్ పై పచ్చ మీడియా పద్ధతిలేని ఆరోపణలతో వ్యక్తిగత హననం చేస్తున్న తీరు శోచనీయం అన్నారు.
సామాజిక సేవా సంస్థల నుంచి, అంతర్జాతీయ వేదికల వరకు తెలంగాణ ప్రతిష్టను పెంచిన నాయకుడిపై విమర్శల పేరిట వ్యక్తిగత దాడులు చేయడం ఎవరి అజెండాలో భాగమో ప్రజలకు అర్థమవుతోందనీ, ప్రజల నమ్మకాన్ని గెలుచుకున్న నాయకుడిపై అసత్య ప్రచారాలు చేసే ప్రతి ఒక్కరికి గట్టి బుద్ధి చెప్పే సమయం వచ్చేసిందని అన్నారు.కేటీఆర్ పై వ్యక్తిగతంగా దాడి చేసిన ప్రతి ఒక్కరిని ఉరికించడమే సమాధానం అని,మేం ప్రశాంతంగా ఉన్నామంటే దానర్థం భయపడ్డామని కాదని,గౌరవం ఇచ్చేవారికి గౌరవం, హద్దులు దాటి వచ్చినవారిని ఊహించలేని తీరులో ఎదుర్కొంటాం అని గట్టి హెచ్చరించారు. తెలంగాణను దెబ్బతీసే దుష్టశక్తుల కుట్రలను ప్రజలు తేలిగ్గా అర్థం చేసుకుంటున్నారని కేటీఆర్ సేన అనేది నాయకుడి పరిరక్షణ కోసం పోరాడే సమరసేన అని మేం వెనకకు తగ్గేది లేదని కేటీఆర్ సేన మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు వాంకుడోత్ తరుణ్ నాయక్ పేర్కొన్నారు.

## ఉపాధ్యాయుడి పాత్ర చిరస్మరణీయం



భీమదేవరపల్లి, జూన్ 29(మేజర్ న్యూస్ సూర్య):ప్రతి విద్యార్థి జీవితంలో ఉపాధ్యాయుడి పాత్ర చిరస్మరణీయంగా మిగిలిపోతుంది. భీమదేవరపల్లి మండలంలోని గట్లనర్సింగాపూర్ గ్రామానికి చెందిన తాటికొండ మధుసూదనాచారి, హుస్నాబాద్ మండలం అంతకపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుడిగా విధులు నిర్వర్తిస్తున్నాడు. కాగ నేడు ఆయన పదవీ విరమణ చేయనున్నారు. పదవి విరమణ కార్యక్రమాన్ని నిర్వహించడానికి కుటుంబ సభ్యులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఘనంగా ఏర్పాట్లు చేశారు. 1998 లో ఉపాధ్యాయ వృత్తిలో చేరిన మధుసూదనాచారి నేటి వరకు సేవలు అందించారు. ఈ సందర్భంగా భార్య మమత, కుమారులు, కోడళ్ళు ప్రశాంత్, రమ్య, శ్రీకాంత్, అక్షిత, కుమార్తె, అల్లుడు, కల్పన, శేఖర్ లు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

# జర్నలిస్టులపై భౌతిక దాడులన్ని రాజ్యాంగం,ప్రజా స్వామ్యంపై దాడులే..

**-మహాన్యూస్ ఛానల్ పైదాడులు జరగడం దురదృష్టం..**
**-రాష్ట్రంలో ఇలాంటి సంఘటనలు పునరావృత్తం కాకుండా ప్రభుత్వం చర్యలు ఉండాలి.**



మహబూబాబాద్, బయ్యారం మేజర్ న్యూస్ సూర్య,జూన్ 29.జర్నలిస్టుల పైన జరిగే దాడులు మొత్తం కూడా రాజ్యాంగం ప్రజాస్వామ్యం పైన జరిగే దాడులుగానే భావించాలని, డబ్ల్యూ జే ఐ జిల్లా కన్వీనర్ నాయిని ఇంద్రారెడ్డి అధ్యక్షతన జిల్లా కోర్టు సెంటర్ లో శనివారం మహా న్యూస్ ఛానల్ కార్యాలయం పై భౌతిక దాడులకు నిరసన కార్యక్రమంలో పలువురు వక్తలు అన్నారు, తెలంగాణా, సామాజిక ఉద్యమకారులు (నాగార్జున ) ఉప్పలయ్య, వకీలు దర్శనాల రామకృష్ణ మాట్లాడుతూ... ముందుగా టీ%ఎ%న్యూస్ యాంకర్ స్వచ్ఛ మృతికి సంతాపం తెలిపి జోహార్లు అర్పించారు,మహా న్యూస్ ఛానల్ కార్యాలయం పై జరిగిన దాడిని ముక్త ఖండించాలని కోరారు.ప్రశ్నించే గొంతులు జర్నలిస్టులు ఉంటేనే రాజ్యాంగానికి ప్రజాస్వామ్యానికి బలం బలగం అన్నారు. మహా న్యూస్ ఛానల్ పై జరిగిన దాడిని ప్రజలపై జరిగిన దాడిగానే భావించాల్సి ఉంటుందన్నారు.. వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండియా రాష్ట్ర కమిటీ సభ్యులు వేముల అయోధ్య రామయ్య మాట్లాడుతూ అత్యంత భయానక దాడులు మహా న్యూస్ ఛానల్ కార్యాలయం భౌతిక దాడులు జరగడాన్ని,జర్నలిస్టు సమాజం ముక్తకంఠం తో ఖండించాలని అన్నారు.అహింసా మార్గంలో చుక్క రక్తం చిందించకుండా, అహింసావాది గాంధీ మార్గంలో రాష్ట్రాన్ని సాధించాలని పిలుపునిచ్చిన అమరజీవి ప్రొఫెసర్ జయశంకర్ సార్ స్ఫూర్తి తో సాధించిన తెలంగాణ రాష్ట్రంలో జర్నలిస్టులపై దాడులు జరగడం దారుణం అన్నారు, పదేళ్లుగా పరిపాలించే అవకాశం పొందిన, ప్రతిపక్షంగా బాధ్యతలు నిర్వర్తించ వలసిన బిఆర్ఎస్ పార్టీ మూకలు ఈ దాడులు చేసారనే ఆరోపణలు రావడం అత్యంత విషాదం అన్నారు,ఈ నిరసన కార్యక్రమంలో వార్తాపత్రిక బ్యూరో వర్కింగ్ జర్నలిస్ట్ అఫ్ ఇండియా కో కన్వీనర్స్ ఆకుల రమేష్, సంకపల్లి సుమన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జనగామలో సరికొత్త బోనాల పాట షూటింగ్ సందడి



జనగామ టౌన్ జూన్ 29(సూర్య):–బోనమెత్తి రావమ్మ రంగమెక్కి ఆడవమ్మా అంటూ సరికొత్త బోనాల సంప్రదాయాన్ని వివరిస్తూ జె ఎస్ కె ట్యూన్స్ సమర్పణలో కొత్త బోనాల పాట ఆదివారం జనగామ ప్రాంతంలో షూటింగ్ సందడి మెదలైంది.దుర్గమ్మ దేవాలయం వద్ద షూటింగ్ చేసిన ఈ పాట రచించి చిలుమోజు సాయికిరణ్ చక్కని సంగీతాన్ని సమకూర్చారు. ఈపాటను గాయకులు జ్యోతిక ముదిరాజ్ గానం చేశారు. కొరియోగ్రఫీ జగత్ జ్యోతి , దర్శకులు కిరణ్ కుమార్ ఆచార్య, డివోపి వినయ్,అసిస్టెంట్ కెమెరామెన్ యువ, సైడ్ డాన్సర్స్ గా అవంతిక రేష్మ మనోజ్ సాయితేజ పల్లవి సంజన ఆకట్టుకునే నృత్యాలు చేశారు. జానపద కళాకారులు కడారీ శ్రీను డప్పు వాయిద్యంతో బోనాల కోలాటంలో గౌరమ్మ,అంజమ్మ, యాదలక్ష్మీ, రాజమణి నెత్తిన బోనాలు,చేతులో కోలలు వేప మండలతో నృత్య ప్రదర్శన కెమెరాలో బందించారు.ఆలయ అర్చకులు ఆనంద చార్యులు, టెక్నికల్ టీమ్ గా సాయి అనంతారం, యాకేష్ వ్యవహరించారు.ఈ సందర్భంగా జె ఎస్ కె ట్యూన్స్ ఆదినేత చిలుమోజు సాయికిరణ్ మాట్లాడుతూ అతి త్వరలో ఈ పాటను యూట్యూబ్ ఛానల్ లో విడుదల చేస్తామని చెప్పారు.

# ఎమ్మెల్యే ఎంపీ చొరవతో డయాలసిస్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలి

## ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు వెంకన్న



నెల్లికుదురు,జూన్ 29మేజర్ న్యూస్ (సూర్య) మహబూబాబాద్ శాసనస భ్యులు ముఖ్య మురళి నాయక్, పార్లమెంటు సభ్యులుపోరిక బలరాం నాయక్లు చొరవతీసుకొనిమండలకేంద్రంలో డయలాసిస్ కేంద్రాన్నిఏర్పాటు చేయుటకుకృషి చేయాలనిఎమ్మార్పీఎస్ మండలఅధ్యక్షులు తూళ్ళవెం కన్నఅన్నారు.ఆదివారంమండల కేంద్రంలోవిలేకరుల తోఆయన మాట్లాడుతూ మండలంలో కిడ్నీ సమస్యతోబాధపడుతూఅనేక ఇబ్బందులు పడుతున్న డయాలసిస్ చేసుకునే వారు రోజురోజుకు పెరుగుతున్నందున మండలకేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోడయాలసిస్ చేసుకునేందుకు అందుబాటులకు తేవాలని ఆయన అన్నారు. మండలంలోని వివిధ గ్రామాలనుండి మండల కేంద్రం కు చేరుకొని మహబూబాబాద్ వచ్చుటకు ఆరోగ్యపరంగా అనేక ఇబ్బందులు అవుతున్నందున, కొంతమంది నర్సంపేట, వరంగల్ కు వెళ్లి వచ్చే వారికి అనేక సమస్యలు ఎదుర్కొంటున్నందున స్థానిక కలెక్టర్ డి ఎం అండ్ హెచ్ ఓ, నాయకులు చొరవ చూపి మండల కేంద్రంలో డయాలసిస్ చేసుకునేందుకు సహకరించాలని కోరారు.

## జులై 9న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి.. సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు మార్తినేని పాపారావు



కేసముద్రం,జూన్ 29: జూలై 9వ తేదీన నిర్వహించనున్న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు మార్తినేని పాపారావు పిలుపునిచ్చారు. కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని సిపిఎం పార్టీ కార్యాలయంలో జల్లే జయరాజు ఆధ్వర్యంలో ఆదివారం జరిగిన సమావేశంలో పాపారావు పాల్గొని మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ప్రజా, కార్మిక, రైతు వ్యతిరేక విధానాలకు పాల్పడు తుందని అన్నారు. కార్మికులు శతాబ్ది కాలానికి ముందు పోరాడి సాధించుకున్న 44 లేబర్ కోడులలో 22 లేబర్ కోడులను రద్దుచేసి కార్మికులను కట్టు బానిసలుగా చేసే నాలుగు లేబర్ కోడులు తెచ్చి కార్మిక హక్కులను కాలరాస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. బడా పెట్టుబడుదారులు, కార్పొరేట్ల కోసం 8 గంటల పని దినాన్ని 12 గంటలకు చేర్చి కార్మికుల శ్రమను దోచుకుంటున్నారని అన్నారు. అందుకే కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రజా, కార్మిక, రైతు వ్యతిరేక విధానాలను ఖండిస్తూ జులై 9 వ తారీఖున జరిగే దేశ వ్యాప్త సమ్మెలో కార్మికులు, రైతులు , ప్రజలు అందరూ పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గొడిశాల వెంకన్న, మండల కమిటీ సభ్యులు సోమారపు ఎల్లయ్య పాల్గొన్నారు.

## నిరుపయోగంగా ఉన్నపల్లెదావఖాన ని అందుబాటులోకి తేవాలి డివిజన్ కార్యదర్శి ఆలకుంట్ల సాయిలు





నెల్లికుదురు జూన్ 29 మేజర్ న్యూస్(సూర్య) మండలంలోని రామన్నగూడెం గ్రామంలో ఏర్పాటు చేసిన పల్లె దావఖాన ని ప్రజలకు అందుబాటులోకి తేవాలని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ తొర్రూరు సబ్ డివిజన్ కార్యదర్శి ఆలకుంట్ల సాయిలు అన్నారు.ఆదివారం విలేకరులతో ఆయన మాట్లాడుతూప్రభుత్వం ప్రజలకు అందుబాటులో ఉండాలనిదావఖాననిర్మించిఆరునెలలుగడిచినప్పటికీ ఇప్పటివరకు కూడా ప్రారంభోత్సవానికి నోచుకోకుండాఅలాగే ఉండిపోయిందని ఆరోపించారు.ప్రజలు రోగులు ఎంతో అవస్థలు పడుతున్నప్పటికీఏ నాథుడు కరుణించట్లేదని అన్నారు.ప్రజలు తెలంగాణ సాధన కోసం నీళ్లు నిధులు నియామకాలువిద్యవైద్యంకోసంఎంతగానో కొట్లాడారని,ప్రాథమిక అవసరాలైన విద్య వైద్యం నీళ్లు ప్రజలకు అందని ద్రాక్ష వలెమారాయనే అన్నారు.వెంటనే పల్లె దావఖాన ను వెంటనేవైద్య సేవలు అందుబాటులోకి తేవాలని,వైద్యులు నర్సులు బెడ్లు 24 గంటల్లోగారోగులకు అందుబాటులోకి తేవాలని డిమాండ్ చేశారు.

# నిరుపేద కుటుంబాల పిల్లల వద్దకే ఉచిత వైద్య శిబిరం

జనగామ టౌన్ జూన్ 29(సూర్య):-జనగామ పట్టణంలోని గ్రీన్ మార్కెట్ పరిసర ప్రాంతాల్లో నివసిస్తున్న పేద కుటుంబాల పిల్లల వద్దకే ఉచిత వైద్య శిబిరానికి ముఖ్య అతిథిగా డాక్టర్ ఎం ఉదయ్ కుమార్ గౌడ్ ఎంబిబిఎస్ ఎండీ చిన్న పిల్లల వైద్య నిపుణులు గుడిసె వాసుల్లో నివసిస్తున్న బాల బాలికల వైద్య పరీక్షలు నిర్వహించి వారికి మందులను అందించారు ఈ సందర్భంగా జనగామ అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంతెన మణికుమార్ వంగ భీమ్ రాజ్ మాట్లాడుతూ జనగామ అమ్మ ఫౌండేషన్ ఆలోచన ఆశయంలో భారతదేశంలో ఆకలి చావులు లేకుండా నియంత్రణ లక్ష్యంగా మహా అన్నదాన కార్యక్రమాలు విద్యా వైద్యంపై అలుపెరుగని ప్రయాణంలో ఈ కార్యక్రమాన్ని ముఖ్యఅతిథిగా విచ్చేసిన డాక్టర్ ఎం ఉదయ్ కుమార్ గౌడ్ ని అభినందించి తానుతే జనగామ ప్రాంతానికి చెందిన విద్యాభ్యాసం చేసి ఇక్కడే వైద్య సేవలు చేస్తూ నిరుపేద కుటుంబాల పిల్లల వద్దకే వచ్చి వైద్య పరీక్షలు చేసి మందుల అందించినందుకు ధన్యవాదాలు తెలియజేశారు. ఇంకా అట్టడుగు స్థాయిలో జనగామ అమ్మ ఫౌండేషన్ సేవా కార్యక్రమాలు విద్య వైద్యంపై ఆహారంపై కార్యక్రమాలకు దాతలు సహకారం యువత కలసి వస్తే కచ్చితంగా జనగామ జిల్లా వ్యాప్తంగా సేవా కార్యక్రమాలు చేయడానికి సిద్ధంగా ఉన్నామని తెలియజేశారు.ఈ సేవా కార్యక్రమంలో అమ్మ ఫౌండేషన్ ప్రతినిధులు నల్ల వినోద్ కుమార్, బింగి నరసింహులు, బొట్ల సాయి, మచ్చ కుమార్, బోట్ల సాంసంగ్, తదితరులు పాల్గొన్నారు



# పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక



భీమదేవరపల్లి, జూన్ 29(మేజర్ న్యూస్ సూర్య):హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ లోని శ్రీ విశ్వశాంతి విద్యాలయంలో 2010-11 విద్యా సంవత్సరంలో విద్యనభ్యసించిన విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేసుకున్నారు. గురువుల పట్ల కృతజ్ఞతతో, మిత్ర బంధాన్ని మరింత బలోపేతం చేసుకోవాలనే ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. "గురుః సాక్షాత్ పరబ్రహ్మ" అనే భావనతో, గురువుల ఆశీస్సులతో ప్రారంభమైన ఈ సమావేశం, స్నేహబంధాన్ని గుర్తు చేస్తూ అనుభూతుల నిలయంగా నిలిచింది. "మీ చిరునవ్వు తెలిసిన మిత్రుని కన్న, నీ కన్నీళ్ల విలువ తెలిసిన మిత్రుడు మిన్న" అనే భావోద్వేగ సందేశం ఈ కార్యక్రమానికి ప్రాణం పోసింది. ఈ సందర్భంగా స్నేహితులతో కలిసి రోజంతా ఉత్సాహంగా గడిపారు. ఈ కార్యక్రమంలో పూర్వ ఉపాధ్యాయులు తాళ్లపల్లి మహేందర్, దస్తరి ఉమామహేశ్వర్, చెప్యాల గోపాల్ రెడ్డి, కాశిరెడ్డి ఆదిరెడ్డి, తిరుపతాచారి, అనగాని శ్రీనివాస్, ఎల్కపల్లి శ్రీనివాస్, మొగిలి, రాములు, ఈశ్వర్, గుడికందుల విజయ్, పద్మ, గీత, జయ, అనిత, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ లబ్ధిదారులకు సిమెంటు, ఐరన్ సగం ధరకే ఇవ్వాలి



కేసముద్రం, జూన్ 29:కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని సిఐటియు ప్రజా సంఘాల కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో సిఐటియు మండల కార్యదర్శి జల్లే జయరాజ్ మాట్లాడుతూ..తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇల్లు లేని పేదోళ్ల సొంతింటి కల నెరవేర్చే విధంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు ఇల్లు నిర్మించుకునే సామాగ్రి అయిన ఐరన్, సిమెంట్ ధరలు విపరీతంగా పెరగడం వలన పేద లబ్ధిదారులు ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకునే స్థితిలో లేరని బయట అప్పులు తెచ్చి ఇల్లు నిర్మించుకుని అప్పుల పాలు కాకుండా ఇందిరమ్మ ఇండ్ల పేదల సొంతింటి కల నెరవేరాలంటే కాంగ్రెస్ ప్రభుత్వమే ఇందిరమ్మ ఇండ్ల నిర్మించుకునే లబ్ధిదారు లందరికీ ఇంటికి సరిపడా సిమెంటు,ఐరన్ సగం ధరలకే ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.

## బయ్యారం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులను చేర్పించండి.

### -ఇంటర్ అడ్మిషన్ల గడువు పొడిగింపు.



బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య జూన్ 29.ఇంటర్ ఫస్టియర్ అడ్మిషన్ల గడువును జులై 31 వరకు పొడిగిస్తున్నట్లు ఇంటర్ బోర్డు ప్రకటించిన నేపథ్యంలో తాజాగా పదోతరగతి సప్లిమెంటరీ ఫలితాలు విడుదలైన సందర్భంగా బయ్యారం జూనియర్ కళాశాలలో అడ్మిషన్ తీసుకోవాలని విద్యార్థులకు బయ్యారం జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ నరేంద్ర రాజు సూచించారు.ఇక గడువు పొడిగింపు ఉండదని, ఇదే లాస్ట్ ఛాన్స్ అని ఒక ప్రకటనలో తెలిపారు.ఉన్నత ప్రమాణాలతో, ఉత్తమ ఫలితాలు సాదిస్తున్న బయ్యారం జూనియర్ కళాశాలలో విద్యార్థులు చేరాలని బయ్యారం చుట్టపక్కల గ్రామాల విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలనే లక్ష్యంతో చేసిన కృషిని ప్రజలందరూ గుర్తుంచలన్నారు.అనుభవం కలిగిన అధ్యాపకులు ఈ కళాశాలలో ఉన్నారని, కళాశాలలో సౌకర్యాలు మెరుగు పర్చాలనే సంకల్పంతో ఉన్నామని,విద్యార్థుల తల్లిదండ్రుల ఈ విషయాన్ని గుర్తించి ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో అడ్మిషన్ తీసుకొని, భవిషత్ కూడా కళాశాల మనుగడ సాగించేందుకు సహకరించాలని పిలుపునిచ్చారు.ఈ కళాశాలలో అడ్మిషన్ తీసుకున్న బాలికలకు ఉచిత వసతి, భోజన సదుపాయలు ప్రభుత్వం పిఎంఎచ్ బాలికల హాస్టల్ ఏర్పాటు చేసింది.కాబట్టి ప్రభుత్వం కళాశాలలో అడ్మిషన్ తీసుకొని ఆర్థికంగా మీ తల్లిదండ్రులకు ఆర్థిక భారం లేకుండా హాస్టల్ ఉచిత వసతి భోజన సదుపాయాలు ఉపయోగించుకోవాలని ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్, వార్డెన్ రాజ్యలక్ష్మి కోరారు.

# మామిడి తోటలో దౌర్జన్యంగా విద్యుత్ స్తంభాల ఏర్పాటు



### - మనస్థాపనతో పురుగుల మందు సేవించిన తోట యజమాని
### - మరిపెడ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన పట్టించుకోని వైనం..

మరిపెడ,జూన్ 29,మేజర్ న్యూస్(సూర్య):మామిడి తోట చెట్ల మధ్య ఓ వ్యక్తి రాత్రికి రాత్రే దౌర్జన్యంగా విద్యుత్ స్తంభాలు,తీగల ఏర్పాటు చేశాడు.ఇది తెలిసిన తోట యజమాని పురుగుల మందు సేవించి ఆత్మయత్నానికి పాల్పడ్డాడు. ఈ ఘటన మరిపెడ మండలం రాంపురం గ్రామంలో ఇటీవల చేసుకోగా ఆదివారం వెలుగులోకి వచ్చింది.బాధితుడు కుమారుడు రాజా కుమార్ తెలిపిన వివరాల ప్రకారం... రాంపురం గ్రామానికి చెందిన మామిడి తోట రైతు మాడుగుల ఉపేందర్ కు గ్రామ రెవెన్యూ పరిధిలోని ఐదున్నర ఎకరాల మామిడి తోట కలిగి ఉంది.ఈ తోటపక్కనే గట్టు ఉన్న అదే గ్రామానికి చెందిన చింతపల్లి మల్లయ్య అనే వ్యక్తి మామిడి తోట చెట్ల మధ్య నుంచి తన బోరు మోటర్ కు విద్యుత్ కోసం ఈనెల 19వ తారీఖున కొందరు ప్రైవేటు వ్యక్తుల తో కలిసి అర్ధరాత్రి మూడు స్తంభాలను నిర్మించి తీగలను ఏర్పాటు చేశాడు.దీంతో విషయం తెలిసి తోట వద్దకు వెళ్ళిన యజమాని ఉపేందర్ తీవ్ర మనస్థాపానికి గురై అక్కడే పురుగుల మందు సేవించి ఆత్మహత్యయత్నానికి పాల్పడ్డాడు.ఇది గమనించిన కుటుంబ సభ్యులు సూర్యాపేటలోని ఓ ఆసుపత్రికి తరలించి ఉపేందర్ కు చికిత్స అందించారు.

**మా నాన్న ఆత్మహత్యాయత్నానికి కారణమైన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలి**

విద్యుత్ శాఖ అధికారుల అనుమతి లేకుండా,మాకు తెలియకుండా మామిడి తోట చెట్ల మధ్య ఇంత దౌర్జన్యంగా చింతపల్లి మల్లయ్య అనే వ్యక్తి విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేశాడని ఆరోపించారు.మా నాన్న మాడుగుల ఉపేందర్ పురుగుల మందు సేవించి ఆత్మహత్యాయత్నానికి కారణమైన సదరు వ్యక్తి చింతపల్లి మల్లయ్య పై చర్యలు తీసుకొని, అక్రమంగా మామిడి తోట చెట్ల మధ్య నిర్మించిన విద్యుత్ స్తంభాలను తొలగించాలని ఆయన అధికారులను వేడుకున్నాడు.ఈ విషయంపై అదే రోజు అనగా ఈనెల 19వ తారీఖున తానే స్వయంగా వెళ్లి మరిపెడ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసిన కేసులో ఇప్పటివరకు ఎలాంటి పురోహగతి లేదని రాజకుమార్ ఆరోపించారు.

# దళితజర్నలిస్టులకు ప్రత్యేకకార్పొరేషన్‌తో పాటుగా ఇందిరమ్మ ఇళ్ల స్థలాలను కేటాయించాలి




### జాతీయమాలమహానాడుజాతీయ కార్యదర్శి అశోద భాస్కర్

నెల్లికుదురుజూన్ 29 మేజర్ న్యూస్(సూర్య) దళిత జర్నలిస్టులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని,ఏందిరా మైండ్ లో కేటాయించాలని జాతీయ మాలమహానాడు జాతీయకార్యదర్శి అశోదా భాస్కర్ అన్నారు.ఆదివారం మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్లోమాలజర్నలిస్టులు అందరూ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసే నివాళులర్పించి,ప్రగతి పబ్లిక్ స్కూల్లోతెలంగాణ మాల జర్నలిస్ట్ అసోసియేషన్ ద్వితీయ వార్షికోత్సవవేడుకలలోసంఘ గౌరవ అధ్యక్షులు బొడ్డుఅశోక్ అధ్యక్షతన ఏర్పాటుచేసిన సమావేశానికి ముఖ్యఅతిథిగా జాతీయ మాల మహానాడు జాతీయ కార్యదర్శిఅశోదా భాస్కర్ హాజరైమాట్లాడుతూజర్నలిస్టులు నీతి నిజాయితీ నిబద్ధతతోపనిచేసి మంచి పేరు తెచ్చుకోవాలని అన్నారు.జాతి ప్రయోజనాల కోసం శ్రమించడమే కాకుండా,సమాజంలోని సమస్యలను పరిష్కరించాలని అన్నారు.విధి నిర్వహణలో భాగంగామృతి చెందిన జర్నలిస్టు కుటుంబాలకు ఆర్థిక సహాయంగా 5 లక్షల రూపాయలు అందజేయాలనిఅన్నారు.ఈ కార్యక్రమంలో టీఎంజేఏ జిల్లా అధ్యక్షులుచంద శ్రీనివాస్,జిల్లా ప్రధాన కార్యదర్శి బేతమల్ల సహదేవ్,జాతీయ మాల మహానాడు జిల్లా అధ్యక్షుడుచిట్టిమల్ల మహేష్,ప్రధాన కార్యదర్శి బెజ్జం ప్రేమ్ కుమార్,దార్ల భాస్కర్,తవ్వల జైపాల్,దాసు,సందఅనిల్,చెదల ఏకాంతం,కొప్పుల శ్రీను,మెరుగు సజీవ,గండమల్ల రోశయ్య,రామకృష్ణ, అశోక్,శ్యామ్,శ్రీను,రవి, వీరన్న,నాగేశ్వరరావు,రాకేష్,కారం ప్రశాంత్,బాణాల సంజీవ పాల్గొన్నారు.

## యాదాద్రి దైవ దర్శనం చేసుకున్న మాజీ మంత్రి ఎర్రబెల్లి



పాలకుర్తి జూన్ 29 మేజర్ న్యూస్ (సూర్య)యాదాద్రి భువనగిరి జిల్లా శ్రీ లక్ష్మి నరసింహా స్వామి ఆలయంలోమాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ప్రత్యేక పూజలు చేశారు. యాదాద్రి ఆలయ కమిటీ సభ్యులు శాలువాతో సత్కరించి ఆయన స్వాగతం పలికారు.ఆలయ అర్చకులతో వేద పండితుల సాక్షిగా దైవ మంత్రోచ్ఛారణతో శ్రీ లక్ష్మి నరసింహా స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారి ఆశీర్వాదం తీసుకున్నారు.
ఆయన తో పాటు యాదాద్రి బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నేతలు ఉన్నారు.

## మాజీ బూత్ అధ్యక్షున్ని పరామర్శించిన బిజెపి నాయకులు



నెల్లికుదురుజూన్ 29 మేజర్ న్యూస్(సూర్య) మండలంలోని మునిగలవీడు గ్రామానికి చెందిన మాజీ భూత్అధ్యక్షులు తుప్పతూరి యాకాంబ్రం ఇటీవల అనారోగ్యంతో కిడ్నీ ఆపరేషన్ చేయించుకోవడం జరిగిందని తెలిసి ఆదివారం భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడుచందు రాజు,మాజీ జిల్లాఉపాధ్యక్షులు నల్లానిపాపారావు వారి స్వగృహానికి వెల్లి పరామర్శించారు.తన ఆరోగ్య పరిస్థితిని తెలుసుకొని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.అధైర్య పడవద్దని తనకు అండగా ఉన్నామని ధైర్యం చెప్పారు.వారి వెంటబొబ్బాల కృష్ణ,దుస్స యాకన్న,డేగల నవీన్,తూము శ్రీను,డేగల రమేష్,జీలకర్ర వెంకన్న తదితరులుపరామర్శించారు.

## వర్షాలు కురిసి పంటలు బాగా పండాలని బొడ్రాయికి ప్రత్యేక పూజలు:



పాలకుర్తి జూన్ 29 మేజర్ న్యూస్ (సూర్య)పాలకుర్తి మండలం దుబ్బతండా ఎస్సీ కేవుల తండాలో వర్షాలు కురిసి పంట పొలాలు భాగ పండాలనిహోగ్రామ బొడ్రాయికి మహిళలు నీళ్లతో ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గ్రామ మహిళలు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికల కోసమే శిలాఫలకాలు





### బి.ఆర్.యస్ మండల పార్టీ అధ్యక్షుడు పసునూరి నవీన్

పాలకుర్తి జూన్ 29 మేజర్ న్యూస్ (సూర్య)గత భారత రాష్ట్ర సమితి పార్టీ ప్రభుత్వంలో రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆధ్వర్యంలో విడుదల చేసి శంకుస్థాపన చేసిన పనులకే మళ్లీ శంకుస్థాపన చేస్తున్న స్థానిక ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ఉమ్మడి జిల్లా ఇంచార్జ్ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి లు మళ్ళీ శంకుస్థాపన చేస్తున్నారని పాలకుర్తి మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పసునూరి నవీన్ అన్నారు.పాలకుర్తి మండలం కేంద్రంలోని భారత రాష్ట్ర సమితి కార్యాలయంలో విలేకరుల సమావేశంలో నవీన్ మాట్లాడుతూ గతంలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు చేతుల మీదుగా తేదీ 09-102023 రోజున పాలకుర్తి పట్టణ కేంద్రంలో ని ప్రభుత్వ హస్పటల్ ను 30 పడకల నుంచి 50 పడకల హాస్పటల్ గా 17 కోట్ల 50 లక్షల రూపాయలకు శంకుస్థాపన చెయ్యగా దానినే మళ్లీ శంకుస్థాపన చెయ్యడం హేమమైన చర్యక మేము భావిస్తున్నాం.స్థానిక ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, ఇంచార్జ్ మంత్రి పొంగలేటి శ్రీనివాస్ రెడ్డి లకు సూటిగా ప్రశ్నిస్తున్నాం మీరు అభివృద్ధి చేయదల్చుకుంటే పాలకుర్తి నియోజకవర్గం లో గతంలో దాదాపు 70 నుండి 80% వరకు పూర్తయిన పనులను కంప్లీట్ గా పూర్తి చేసి మీ చిత్తశుద్ధిని చాటుకోవాలని వారు అన్నారు.పాలకుర్తి మండల కేంద్రాన్ని ఒక పర్యటక కేంద్రంగా తీర్చిదిద్దే క్రమంలో రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు వేలకోట్ల రూపాయలు వెచ్చించి పనులు ప్రారంభం చేశారు అందులో భాగంగానే బమ్మెర పోతన మందిరం మరియు ఆడిటోరియం, వాల్మీకి జన్మస్థలమైన వల్మీడి దేవస్థానం, ఆదికవి పాల్కురికి సోమనాథుడైన సోమేశ్వర స్వామి దేవస్థానం, సోమనాథ కళాపీఠం పనులు పూర్తి కావాల్సినవి ఉన్నాయి.హరిత హెూటల్ 25 కోట్లు సాంక్షన్ చేసి ఉన్నాయి.తిరుమల తిరుపతి దేవస్థానం వారిచే కల్యాణ మండపం ఏసీ ఫంక్షన్ హాల్ పూర్తి చేసినప్పటికీ ప్రారంభోత్సవానికి నోచుకోని వైనంలో ఉన్నాయని ఆయన అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వానికి మరియు స్థానిక ఎమ్మెల్యే యశస్విని రెడ్డి కి,ఇంచార్జ్ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారికి మేము ఒకటే చెప్పదలుచుకున్న మీరు స్థానిక సంస్థల ఎన్నికల కోసమే ఈ శిలాఫలకాలు అయితే పాలకుర్తి ప్రజలు చాలా తెలివిగలవారు మీరు ఎన్ని జిమ్మిక్కులు చేసిన మిమ్మల్ని పాలకుర్తి ప్రజలు నమ్మరు అని వారు అన్నారని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ నల్ల నాగిరెడ్డి,పాలకుర్తి సొసైటీ వైస్ చైర్మన్ కారు పోతుల వేణు,పార్టీ ప్రధాన కార్యదర్శిమాచర్ల ఎల్లయ్య,పార్టీ మండల ఉపాధ్యక్షులు పాము శ్రీనివాస్, పార్టీపట్టణ అధ్యక్షుడు కదుదుల కరుణాకర్ రెడ్డి కటారి పాపారావు,మాటూరి యాకయ్య, కత్తి సైదులు,కోల నారాయణ, లాకావత్ వెంకట్ ,లాకావత్ సురేష్ నాయక్ ,గాదెపాక శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల పాఠశాలల కారణంగా ప్రభుత్వ బడుల్లో పిల్లలు తగ్గిపోతున్నారు






### -టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు బలాస్టి రమేష్.

మహబూబాబాద్ టౌన్ జూన్ 29 మేజర్ న్యూస్ (సూర్య) ప్రభుత్వ బడులు వాటికవే మూసివేతకు చేరువయ్యేలా ప్రభుత్వం విధానాలను రూపొందిస్తున్నదని పైకి మాత్రం వాటిని ప్రోత్సాహిస్తున్నట్లు ప్రకటనలు గుప్పిస్తుందని టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు బలాస్టి రమేష్ అన్నారు.ఆ సంఘం మహబూబాబాద్ జిల్లా కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన జిల్లా కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడుతూ అనేక రకాల గురుకుల పాఠశాలల కారణంగా ప్రభుత్వ బడుల్లో పిల్లలు తగ్గిపోతుంటే ఇంకా కొత్త పేర్లతో కొత్త పాఠశాలలను నెలకొల్పి ప్రభుత్వ బడులను పూర్తిగా మూసివేసేందుకు ప్రయత్నం చేస్తున్నారని అన్నారు.యంగ్ ఇండియా,ఇంటిగ్రేటెడ్, పబ్లిక్, ఫౌండేషన్ స్కూల్స్ పేరుతో కొత్త వాటి ఏర్పాటును మానుకొని ఉన్న పాఠశాలల బలోపేతానికి చిత్తశుద్ధితో పనిచేయాలని హితవుపలికారు. మోడల్ స్కూల్స్,ఏకలవ్య మోడల్ స్కూల్స్,కెజిబివి,ఎస్సి, ఎస్టీ,బీసీ,మైనారిటీ గురుకులాలు,స్పోర్ట్స్ స్కూల్స్,బెస్ట్ అవైలబుల్ స్కీం వంటివన్నీ సంప్రదాయ పాఠశాలలు లేకుండా చేసేందుకు దోహదం చేస్తున్నాయని అన్నారు.ఒకవైపు ప్రైవేట్ స్కూల్స్ దాడి,మరొక వైపు సొసైటీ గురుకులాల దాడిని తట్టుకొని విద్యార్థులను నమోదు చేసుకోవడానికి ఉపాధ్యాయులు కష్ట పడుతుంటే వారి మీద బురద జల్లే పనులు ప్రభుత్వం చేస్తుందని తెలిపారు.

జిల్లా ప్రధాన కార్యదర్శి పులిచింత విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులను మంజూరు చేయడానికి పది శాతం ముడుపులు చెల్లించాల్సి వస్తుందని అవినీతి పరాకాష్టకు చేరిందని అన్నారు.ఉపాధ్యాయులు సమస్యల పరిష్కారానికి ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో ప్రభుత్వం తాత్సారం చేస్తుందని మండిపడ్డారు. ఈ సమావేశంలో రాష్ట్ర కౌన్సిలర్లు చుంచు శ్రీశైలం, సోమారపు ఐలయ్య,జిల్లా కమిటీ సభ్యులు బొల్లం శ్రీనివాస్, చీకటి వెంకట్రామనర్సయ్య,చీకటి ఉపేందర్, వై. సాయిబాబు,రాచకొండ ఉపేందర్, టీ. రవీందర్,జి. కిషన్,పెండ్లి రవీందర్ రెడ్డి,కొండం జనార్ధన్, కె.వెంకటేశ్వర్లు మండలాల బాధ్యులు పాల్గొన్నారు.

# మిత్రమా.. నీ జ్ఞాపకాలు మరవం..



## ప్రమాదంలో కోల్పోయిన మిత్రుడి జ్ఞాపకార్థం హెల్మెట్లు పంపిణీ
## స్మార్ట్ ఫోన్ కు ఇచ్చిన ప్రాధాన్యత హెల్మెట్ ధరించడంలో ఇవ్వడం లేదు
## దేవరుప్పుల ఎస్ఐ ఊర సృజన్ కుమార్

దేవరుప్పుల జూన్ 29 మేజర్ న్యూస్ (సూర్య):దేవరుప్పుల మండలంలోని సింగరాజుపల్లి గ్రామానికి చెందిన మండుగులోజు వినయ్ కుమార్ (27) వృత్తిరీత్యా రోజు మాదిరిగానే ద్విచక్ర వాహనంపై జూన్ 8వ తేదీన ఉదయం జనగామ వెళుతుండగా మార్గం మధ్యలో వనపర్తి - వడిచర్ల గ్రామాల మధ్య జనగామ - సూర్యపేట జాతీయ రహదారిలో ద్విచక్ర వాహనంపై వెళు తుండగా డీసీఎం ఎదురుగా వచ్చి ఢీకొట్టడంతో తలకు బలమైన దెబ్బ తగిలి అక్కడికక్కడే మరణించాడు. వినయ్ కుమార్ మరణాన్ని జీర్ణించుకోలేక తన తోటి మిత్రులు ఒక నిర్ణయానికి వచ్చి హెల్మెట్ ధరించకపోవడం వల్ల మిత్రుడు మరణించాడని గ్రామంలో ఇంకెవరికి ఇలా జరగకూడదనే ఆలోచనతో స్నేహితుడి జ్ఞాపకార్థం ఆదివారం గ్రామంలోని ద్విచక్ర వాహనదారులకు దాదా100 హెల్మెట్లను పంపిణీ చేసి హెల్మెట్ యొక్క ప్రాముఖ్యత గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న స్థానిక ఎస్సై సృజన్ కుమార్ మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ వాడకంతో తమ ప్రాణాలు కాపాడుకోవచ్చని వెనుకాల కూర్చునే వారు కూడా హెల్మెట్ ధరించి రక్షణ పొందాలని సూచించారు. యువత స్మార్ట్ ఫోన్ కు ఇచ్చే ప్రాధాన్యత ప్రాణాలను కాపాడే హెల్మెట్ కు ఇవ్వడం లేదని, హెల్మెట్ ధరించాలని తెలిసి కూడా కొందరు ప్రమాదాల బారినపడి ప్రాణాలు కోల్పోతున్నారని అన్నారు. ఈ సంవత్సరం మండల పరిధిలో జరిగిన రోడ్డు ప్రమాదాలలో దాదాపు 13 మంది హెల్మెట్ ధరించక చనిపోయారని, బైక్ నడపడం ఉత్కంఠభరితంగా, ఆనందదాయకంగా ఉంటుంది, కానీ ప్రమాదం జరిగినప్పుడు మరణం సంభవిస్తే ఆ కుటుంబం రోదనలు అత్యంత బాధాకరంగా ఉంటాయని, ద్విచక్ర వాహనం నడుపుతున్నప్పుడు మిమ్మల్ని మీరు రక్షించుకోవడానికి అత్యంత ముఖ్యమైన మార్గాలలో ఒకటి హెల్మెట్ ధరించడమని అన్నారు. మిత్రుడి జ్ఞాపకార్థం గ్రామంలో హెల్మెట్ లు పంపిణీ చేసిన తోటి మిత్రులను గ్రామస్తులు అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ కత్తుల విజయ్ కుమార్ రెడ్డి మాజీ సర్పంచ్ గోపాల్ దాస్ మల్లేష్ బీఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు మేకపోతుల నరసింహ వడ్లకొండ పద్మయ్య మహమ్మద్ పాషా పాత్రికేయులు దీకొండ విష్ణు గ్రామ పెద్దలు యువకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పుల సాలయ్య పార్థివదేహానికి నివాళులు కుటుంబానికి పరామర్శ



## మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

దేవరుప్పుల జూన్ 29 మేజర్ న్యూస్ (సూర్య):దేవరుప్పుల మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ కార్యకర్త ఉప్పుల రాంనర్సయ్య తండ్రి ఉప్పుల సాలయ్య గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఆదివారం మరణించగా విషయం తెలుసుకున్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఉప్పుల సాలయ్య పార్థివదేహాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వారి వెంట బీఆర్ఎస్ జిల్లా నాయకులు పల్లా సుందర్ రాంరెడ్డి మండల పార్టీ అధ్యక్షులు తీగల దయాకర్ గౌడ్ మాజీ ఎంపీపీ కొల్లూరు సోమయ్య మండల ముఖ్య నాయకులు ఏల సుందర్ సీనియర్ నాయకులు జోగు సోమనర్సయ్య ఆలకుంట్ల యాదగిరి గ్రామ పార్టీ అధ్యక్షులు వెంకటేశ్వర్లు కారుపోతుల బిక్షపతి బొందుగుల సోమయ్య మాజీ సర్పంచ్ చింత యాదగిరి భాషిపాక అబ్బయ్య గండిపెల్లి యాకయ్య గొడిశాల మల్లేష్ జోగు ఐలుమల్లు పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు యువజన నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# సీనియర్ జర్నలిస్టును పరామర్శించిన మాజీ ఎంపీ కవిత



నెల్లికుదురు జూన్ 29 మేజర్ న్యూస్( సూర్య) మండలంలోని బ్రాహ్మణ కొత్తపెల్లి గ్రామానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ పెరుమాండ్ల చంద్రమౌళి గత కొద్ది కాలంగా కిడ్నీ సమస్యతో డయాలసిస్ చేయించుకుంటూ ఇబ్బంది పడుతున్నాడని తెలిసి ఆదివారం మాజీ ఎంపీ బారాస జిల్లా అధ్యక్షురాలు మాలోత్ కవిత వారి స్వగృహానికి వెళ్లి చంద్రమౌళిని పరామర్శించి, ఆర్థిక సహాయం అందించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ అధైర్య పడవద్దని వీలైనంత త్వరలో కోలుకోవాలని అన్నారు. వారి వెంట టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పరిపాటి వెంకట్ రెడ్డి, బత్తిని అనిల్, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.


# వానలు కురవాలి..వాన దేవుడా..
## కడవెండిలో చిన్నారుల కప్పతల్లి ఆట



దేవరుప్పుల జూన్ 29 మేజర్ న్యూస్ (సూర్య): జూన్ చివరి వారం ముగిసే సరికి కూడా వాన చినుకు జాడ లేకపోవడంతో రైతన్న ఎదురుచూపులు తప్పడం లేదు. చిన్నాపెద్దా తేడా లేకుండా ప్రతీ ఒక్కరూ వరుణ దేవుడు కరుణించాలని.. వర్షాలు కురువాలని కోరుకుంటున్నారు. ఆదివారం దేవరుప్పుల మండలంలోని కడవెండి గ్రామాల్లో చిన్నారులు వానలు పడాలని ప్రార్థిస్తూ కప్పతల్లి ఆటలు ఆడారు. ఈ సందర్భంగా రోకలికి కట్టిన వస్త్రంతో కప్పను ఉంచి ఇల్లిల్లూ తిరుగగా మహిళలు బిందెలతో నీళ్లు తెచ్చి కప్పతల్లి తడిసేలా నీళ్లు పోయడంతోపాటు చిన్నారులపై నీళ్లు పోశారు. చిన్నారులు వాన దేవుడో వానదేవుడా.. వానలు కురవాలి.. వాన దేవుడా అంటూ కప్పతల్లి ఆటలు ఆడుతూ వర్షాలు కులవాలని పంటలు సమృద్ధిగా పండాలని దేవుళ్లను ప్రార్థించారు.

# అంధకారంలో కుమ్మరికుంట్ల ఎస్సీ కాలనీ






- కొన్ని నెలలుగా కాలనీలో వెలగని వీధి దీపాలు
- పట్టించుకోని స్పెషల్ ఆఫీసర్

దంతాలపల్లి,జూన్ 29 ( సూర్య న్యూస్): దంతాలపల్లి మండలం కుమ్మరికుంట్ల ఎస్సీ కాలనీలో గత కొన్ని నెలలుగా వీధి దీపాలు వెలగడం లేదని కాలనీ యువత ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామ స్పెషల్ ఆఫీసర్ ఎంపీడీవో వివేక్ రామ్ పాలనలో ఎస్సీ కాలనీలో వీధి దీపాలు వెలగక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని,అంధకారంలో బిక్కుబిక్కుమంటూ గడుపుతున్నమన్నారు. రోడ్లపై అంధకారం అలుముకోవడంతో విషపురుగులు సంచారం అధికంగా ఉంటుందని,కాలనీ పక్కనే ఉన్న తెలంగాణ గ్రామీణ క్రీడా ప్రాంగణం ముందు వీధి దీపాలు లేకపోవడంతో అసాంఘిక కార్యక్రమాలకు అడ్డగా మారిందని, స్పెషల్ ఆఫీసర్ పట్టించుకున్న పాపాన పోలేదని,అసలు మా గ్రామానికి స్పెషల్ ఆఫీసర్ ఉన్నట్టా ? లేనట్టా ? అని యువత ప్రశ్నిస్తున్నారు.స్పెషల్ ఆఫీసర్ పట్టించుకోకపోవడంతో కాలనీవాసుల బాధలు వర్ణతీతంగా ఉన్నాయని కాలనీ యువత ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి వీధి దీపాల సమస్య పరిష్కరించాలని ఎస్సీ కాలనీ చీకట్లో నుంచి వెలుగులోకి తేవాలని కోరుతున్నారు.

# జాంబవ సంక్షేమ సేవ సంఘంలకు సముదాయక భవనం



కాజీపేట జూన్ 29 మేజర్ న్యూస్ (సూర్య) వరంగల్ పశ్చిమ నియోజకవర్గం కాజీపేట మండలంలోని 40 ఏడో వంటి విజయాలు కాంగ్రెస్ నాయకులు సీరియల్ ఆధ్వర్యంలో జాంబవ మాదిగ సంక్షేమ సేవ సంఘం కమిటీ సభ్యులు ఎమ్మెల్యే నాయని రాజేందర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. జాంబవ మాదిగ సంక్షేమ సేవ సంఘం అనకు స్థలం కొనుగోలుకు ఆర్థిక సహాయాన్ని అందించిన ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డిని తన క్యాంప్ ఆఫీసులో కలిసి పుష్పగుచ్చం ఇచ్చి శాలువాతో కృతజ్ఞత సన్మానం చేసిన జాంబవ మాదిగ సంక్షేమ సేవా సంఘం సభ్యులు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధి కొరకు మొదటి ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని, కాంగ్రెస్ పార్టీ పేద ప్రజల అభ్యున్నతి, అభివృద్ధికి, అర్హులైన పేద ప్రజల సంక్షేమ పథకాలను అమలు చేస్తూ ముందుకు సాగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో విష్ణువర్ధన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ కార్పొరేటర్ గోల్కొండ రాంబాబు, దొంగల కుమారస్వామి, అరుంధతి మాదిగ సంఘం అధ్యక్షులు సిలువేరు విజయభాస్కర్, పోగుల శ్రీనివాస్, శాంభవి సంఘం అధ్యక్షులు ఇమ్మడి రవి, ప్రధాన కార్యదర్శి సిలువేరు మల్లికార్జున్, కోశాధికారి గబడ ఎల్లేష్, సచిన్, మాలతి, రేణుక తదితరులు పాల్గొన్నారు.

## సోమేశ్వర రజక సహకార సంఘం సభ్యులను సన్మానించిన సోమిరెడ్డి గ్రామ రజక సంఘం

కాజీపేట జూన్ 29 మేజర్ న్యూస్ (సూర్య) ఓరుగల్లు ఇలవేల్పు అమ్మ భద్రకాళి దేవస్థానం ఆవరణలో సోమేశ్వర రజక సహకార సంఘం పాలకమండలి సభ్యులుగా నియమితులైన పాలడుగు ఆంజనేయులు, ఓరుగంటి పూర్ణచందర్ లను కాజీపేట మండలం సోమిడి గ్రామ రజక సంఘం సభ్యులు స్వాగతించి ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రజక సంఘం కుల పెద్దలు పాలడుగుల అనిల్ కుమార్, సంఘ పెద్ద మనుషులు పాలడుగుల హరి కిషన్, రామస్వామి, శివకుమార్, సదానందం, జాకీ, రవి, ఉపేందర్, సుధాకర్, శ్రీకాంత్, రమేష్ బాబు, ఉప్పలయ్య, ఆనందం, సురేష్, వేణు, సతీష్, రాజు, చందు మరియు కుల సభ్యులు పాల్గొనడం జరిగింది.

